విశాలాంధ్ర అనంతపురం

www.visalaandhra.com

కర్నూలు, గురువారం 6, మార్చి 2025

బాల్య వివాహాలను ప్రోత్సహిస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర - నార్పల: మండల కేంద్రంలో విద్యాశాఖ కార్యాలయంలో మంగళవారం ప్రధానోపాధ్యాయులకు ఎంఈఓలు క్రిష్ణయ్య,నారపరెడ్డి ఆధ్వర్యంలో నార్పల ఎస్సై సాగర్ బాల్యవివాహాలపై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఎంఈఓలు, ఎస్సై సాగర్ మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై పాఠశాలలో విద్యార్థులకు ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలని తెలిపారు. టోల్ ఫ్రీ నెంబర్ 1098కు ఫోన్ చేసి బాల్య వివాహాలు నిర్మూలించాలని తెలిపారు. బాల్యవివాహాల వల్ల అమ్మాయి, అబ్బాయి జీవితాలు నాశనం అవుతున్నాయన్నారు. 18 ఏళ్లలోపు బాలికలకు, 21 సంవత్సరాల లోపు అబ్బాయిలకి వివాహం చేస్తే పెళ్లి కుమారునికి వారి తల్లిదండ్రులకు పెళ్లిలో పాల్గొన్న వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. బాల్య వివాహం చేసిన.. చేసుకున్న.. ప్రోత్సహించిన రెండేళ్ల జైలు లక్ష రూపాయల జరిమానా ఉంటుందని తెలిపారు.

వినియోగదారుని విజయం

విశాలాంధ్ర, గార్లదిన్నె గార్లదిన్నె గ్రామానికి చెందిన భూపాలం విష్ణువంశి నగరంలోని నరసింహారెడ్డి మోటార్స్ నుంచి న్యూఢిల్లీ కి చెందిన హీరో మోటో కార్ప్ లిమిటెడ్ తయారుచేసిన హీరో మోటార్ సైకిల్ గ్లామర్ వాహనాన్ని 7-7-2021న కొనుగోలు చేశాడు. ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగిగా ఉన్న విష్ణు వంశీ వాహనం రోడ్డుపై అభ్యంతరంగా నిలిచిపోతుండటంతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నాడు. ప్రతిసారి షోరూం కి వెళ్లి చూపించటం వారు రిపేరు చేసి పంపటం జరుగుతూ వచ్చింది. విసుగు చెందిన వినియోగదారుడు వాహనాన్ని షోరూమ్‌లోనే వదిలిపెట్టి తనకు వాహనాన్ని మార్చి ఇవ్వాలని పట్టుబట్టాడు. లీగల్ నోటీసులు కూడా పంపాడు. అయినా ఫలితం లేకపోవడంతో జిల్లా వినియోగదారుల కమిషనరును ఆశ్రయించాడు. ఇరుపక్షాల వాదనలు విన్న తర్వాత వినియోగదారుడికి లోపభూయిష్టమైన వాహనాన్ని విక్రయించినందుకు తయారీదారుని, డీలరును బాధ్యులను చేస్తూ, రూ.76,700 వాహన ధర కింద తిరిగి చెల్లించాలని, మనోవేదనకు 50 వేల రూపాయలు న్యాయ ఖర్చులు రూ.5 వేలు తీర్పు వెలువరించిన 45 రోజుల్లో చెల్లింపు చేయాలని జిల్లా వినియోగదారుల న్యాయస్థానం అధ్యక్షురాలు ఎం శ్రీలత, సభ్యులు డి.గ్రేస్ మేరీ, బి.గోపీనాథ్‌లతో కూడిన ధర్మాసనం తీర్పు వెలువరించింది.

క్రీడా పోటీలకు విద్యార్థి ఎంపిక

విశాలాంధ్ర -రాయదుర్గం : క్రీడా పోటీలకు విద్యార్థి ఎంపికైనట్లు కేటీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రఘు రామమూర్తి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. స్థానిక కే.టీ.ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన ఎస్ వినయ్ సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ క్రీడా పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ రఘురామ మూర్తి తెలియజేశారు. ఈ అబ్బాయి తమిళనాడులోని పెరియర్ యూనివర్సిటీ, శేలంలో జరిగిన హ్యాండ్ బాల్ పోటీల్లో పాల్గొని మంచి ప్రతిభను కనబరిచినట్లు తెలిపారు. ఎస్.వినయ్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి నందుకు కళాశాల ప్రిన్సిపాల్ అభినందనలు తెలియజేశారు.

ఇంటింటా సర్వే ..

విశాలాంధ్ర, డీ.హీరేహాల్ : మండలంలో ఇంటింటా సర్వే కార్యక్రమాన్ని బుధవారం సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ మాధురి సర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటిలో ఎంతమంది చదివి ఉన్నారో 18 సంవత్సరాలు నుండి 60 సంవత్సరాల లోపు చదువుకున్న వారి పేర్లను నమోదు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకుడు కాసిం పీరా ఏఎన్ఎం చంద్రకళ తదితరులు పాల్గొన్నారు

ఎన్ఎంఎంఎస్‌కు ఉరవకొండ విద్యార్థి విగ్నేష్ ఎంపిక

విశాలాంధ్ర, ఉరవకొండ : స్థానిక ప్రభుత్వ సెంట్రల్ హైస్కూల్లో 8వ తరగతి చదువుతున్న విగ్నేష్ నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ స్కీం (ఎన్ఎంఎంఎస్)కు ఎంపికయ్యారు. ఈ మేరకు పాఠశాలలో బుధవారం విగ్నేష్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరితో పాటు ఉపాధ్యాయులు అభినందించారు. రాబోయే నాలుగు సంవత్సరాల పాటు నెలకు రూ.2 వేల చొప్పున కేంద్రం నుండి ఉపకార వేతనం అందుకుంటాడని హెచ్ఎం తెలిపారు. నిస్వార్థ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విగ్నేష్‌కు రెండేళ్లుగా ఈ అర్హత పరీక్షకు ప్రత్యేక శిక్షణ ఇచ్చినట్లు నిస్వార్థ సంస్థ వ్యవస్థాపకులు తాటికొండ వెంకట్ తెలిపారు.

కేంద్రీయ విద్యాలయంలో కాంట్రాక్ట్ పోస్టులకు ఇంటర్వ్యూలు

విశాలాంధ్ర, గుత్తి : పట్టణం పీఎంశ్రీ కేంద్రీయ విద్యాలయంలో బుధవారం కాంట్రాక్ట్ పద్ధతిన పీజీటీ, టీజీటీ పోస్టులకు ప్రిన్సిపల్ మల్కి సాబ్, ఆర్డీవో శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. మొత్తం 10 పోస్టులకు గాను 30 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. ఇంటర్వ్యూలో సెలెక్ట్ అయిన వారికి పోస్టింగులు మంజూరు చేస్తామని తెలిపారు.

వీఆర్వోను నియమించండి



విశాలాంధ్ర-తాడిపత్రి: ఆలూరు గ్రామానికి వీఆర్వోను నియమించండని ఆ గ్రామ ప్రజలు అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ మండలంలోని ఆలూరు గ్రామానికి గ్రామ రెవెన్యూ అధికారి లేక విద్యార్థులకు కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రం, స్థానిక గుర్తింపు పత్రం తీసుకోవాలంటే ఆలూరు గ్రామానికి వీఆర్వో లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు సంబంధించి పట్టాదార్ పాస్ పుస్తకాలలో తప్పులు ఒప్పులు ఉన్న, లేక కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలకు దరఖాస్తు చేసుకోవాలన్న ఇబ్బందులు పడుతున్నామన్నారు. అలాగే పేద ప్రజలకు, రైతులకు ప్రభుత్వం నుండి మంజూరయ్యే ప్రభుత్వ పథకాలకు గ్రామ రెవెన్యూ అధికారి సంతకం కావాలన్నా తాము ఎంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. కావున మండల తాసిల్దార్ ఆలూరు గ్రామ ప్రజల ఆవేదనను, కష్టాలను గుర్తించి, తమకు న్యాయం చేయాలని కోరారు.

ఉపాధి పనుల్లో అధికార పార్టీ నేతల ప్రమేయాన్ని నివారించాలి

వ్యవసాయ కార్మిక సంఘం నేతలు

విశాలాంధ్ర, అనంతపురం : ఉపాధి హామీల్లో అధికార పార్టీ నాయకుల ప్రమేయాన్ని నివారించాలని, గ్రామాల్లో బోగస్ మాస్టర్ బిల్లులపై దృష్టి పెట్టాలని డిడబ్ల్యు ఎం. ఏ, ఏపిడి సుధాకర్ రెడ్డికి బుధవారం వినతిపత్రాన్ని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు టి.రంగయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి బి.కేశవరెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... చాలా గ్రామాల్లో ఇళ్లకు తాళాలు వేసి వలసలు వెళ్లడం జరుగుతోందన్నారు. వ్యవసాయ కూలీలకు జీవించే హక్కును కల్పించేందుకు ఉద్దేశించిన ఉపాధి హామీ చట్టంను పారదర్శకంగా అమలు చేయాలన్నారు. ఈ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు జరుగుతున్న ప్రయత్నాలను అడ్డుకోవాలన్నారు. జిల్లాలలో వర్షాలు సరిగా లేకపోవడంతో ఉన్న గ్రామాలలో పనులు దొరకకపోగా బ్రతకడం కోసం అప్పులు చేస్తూ జీవనం సాగిస్తున్నారన్నారు. ఈ అప్పులు తీర్చడానికి ఉన్న గ్రామాలలో పనులు లేవు. దీంతో జీవనం కోసం ఇతర పక్క రాష్ట్రాలకు వలసల బాట పట్టారన్నారు. వామపక్షాలు, మేధావులు, వ్యవసాయ కార్మిక సంఘాలు, వ్యవసాయ కూలీల శ్రేయస్సు కోరుకునేవారి పోరాటాల ఫలితంగా 2005 సం"లో అప్పటి కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఉపాధి హామీ చట్టం వ్యవసాయ కూలీలు వలసలు పోకుండా నివారించడం జరిగిం దన్నారు. వ్యవసాయ కూలీలకు గ్రామాలలో పని కల్పించేందుకు తీసుకొచ్చిన ఈ చట్టం రాజకీయ జోక్యంతో నిర్వీర్యం అవుతున్న దని, పూర్తి స్థాయిలో పనులను కూలీలందరికి కల్పించకపోవడంతో ఉపాధి కూలీలకు రోజు వేతనం రూ. 700 ఇవ్వాలన్నారు.జాబ్ కార్డులో వున్న అడిగిన ప్రతి ఒక్కరికి ఉపాధి హామీ పనులు 200 రోజులు పని దినాలు ఇప్పించాలన్నారు. జిల్లాలో ఇప్పటికే చేసిన పనికి 9 వారాల పెండింగ్ బకాయిలు చెల్లించాలన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాజకీయ కారణాలతో తీసివేసిన ఉద్యోగులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలన్నారు. బోగస్ మస్టర్లు అరికట్టాలని, శింగనమల మండలంలో ఉపాధి హామీ పథకం టిఎగా పనిచేస్తున్న నారాయణ స్వామిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు చెనరాయుడు, బండారు శివ, పెరుగు సంగప్ప, కైరంబి, రామలక్ష్మమ్మ, మంగమ్మ పాల్గొన్నారు.

ఉపాధి పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి..

సీపీఐ మండల కార్యదర్శి గంగాధర్

విశాలాంధ్ర - నార్పల :- మండల పరిధిలోని చామలూరు గ్రామంలో గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు రావాల్సిన పెండింగ్ బిల్లులను తక్షణమే ఇవ్వాలని సీపీఐ మండల కార్యదర్శి గంగాధర్ డిమాండ్ చేశారు.తమ సమస్యలను పట్టించుకునే వారు లేరని కూలీలు ఆవేదన వ్యక్తం చేశారు. ఎర్రటి ఎండలో పనిచేస్తున్న తమకు ఎలాంటి నీడ,తాగు నీటి సౌకర్యం కల్పించలేదన్నారు.సీపీఐ మండల కార్యదర్శి గంగాధర్ మాట్లాడుతు ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తున్నదని ఆరోపించారు. ప్రభుత్వం కూలీలకు కనీస వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. కూలీలకు కొన్ని వారాల నుంచి డబ్బులు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాలు సరిగా పడకపోవడంతో కరువు పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని గ్రామాల్లో ప్రతీ ఒక్కరు ఉపాధి పనులకు వస్తున్నారని చెప్పారు. ఎండలో పనిచేస్తున్న కూలీలకు కనీసం మంచినీరు అందించడం లేదని ఆరోపించారు.ఉపాధి కూలీలకు వ్యవసాయ పనుల్లేక, ఉపాధి పనులకు బిల్లుల రాక తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. రెండు పూటల పని చేయడం వల్ల కూలీల పనివద్దకు సుమారు సరాసరి రోజుకు 5 నుంచి 7 కిలోమీటర్ల దూరం నడుస్తున్నారని, దీనివల్ల కూలీల ఆరోగ్యం దెబ్బతింటుంది. అలానే కూలీలకు ఇబ్బందులు కలగకుండా మెడికల్ కిట్లు, మజ్జిగ ప్యాకెట్లు ఏర్పాట్లు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ వ్యవసాయ కార్మిక సంఘం ద్వారా ప్రభుత్వ అధికారులను కోరుతున్నాము. అనంతరం గ్రామ శాఖ కార్యదర్శిగా ఉమాపతి, సహాయ కార్యదర్శిగా రమేష్, వారితో పాటు 9మంది సభ్యులతో కలిసి ఏకగ్రీవంగా గ్రామ శాఖ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి చాపల రామాంజి, సుధాకర్, సూరి, నారాయణప్ప, కుల్లాయమ్మ, అరుణమ్మ, ఇంద్ర రమాదేవి, భవాని, లక్ష్మీనారాయణ, కిట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

బిటీపీ భూసేకరణకు కేటాయింపులు పెంచండి

అసెంబ్లీలో ప్రభుత్వ విప్ కాలవ

విశాలాంధ్ర, బొమ్మనహాళ్.. హంద్రీ-నీవా పథకానికి చేసిన బడ్జెట్ కేటాయింపుల్లో భూ సేకరణకు నిదులు పెంచాలని ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు. బుధవారం నాటి అసెంబ్లీ సమావేశంలో హంద్రీ నీవాపై ఆయన అనుబంధ ప్రశ్నలో మాట్లాడుతూ, జీడిపల్లి - బిటీపీ ప్రాజెక్టు పనులు వేగవంతమయ్యేలా బడ్జెట్లో సవరణలు చేయాలని కోరారు. హంద్రీ నీవా పనులకు బడ్జెట్లో రూ.2300 కోట్ల కేటాయింపులతో ప్రాజెక్టు భవిష్యత్తు పై ప్రజల్లో విశ్వాసం కలిగినట్లు అయిందన్నారు. హెచ్.ఎన్.ఎస్.ఎస్. మొదటి దశలో అంతర్భాగంగా చేపడుతున్న జీడిపల్లి - భైరవాణితిప్ప ప్రాజెక్టు భూ సేకరణకు రూ.60 కోట్లు కేటాయింపు సరిపోదని అభిప్రాయ పడ్డారు. బడ్జెట్లో భూసేకరణకు కేటాయింపులు పెంచుతూ బడ్జెట్ పునర్విభజన చేయాలని కోరారు. ఈ మేరకు అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని సంబంధిత మంత్రికి కాలవ విజ్ఞప్తి చేశారు. జీడిపల్లి - భైరవాణితిప్ప, జీడిపల్లి - పేరూరు ప్రాజెక్టులను ప్రాధాన్యత క్రమంలో ఈ ఏడాదిలోనే పూర్తి చేయటానికి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. 2019 ఎన్నికల ముందు హంద్రీనీవా ప్రాజెక్టును మరింత విస్తరిస్తానన్న మాజీ ముఖ్యమంత్రి జగన్ ప్రజలను నిలువునా వంచించారన్నారు. ఐదేళ్ల వైసిపీ పాలనలో కనీసం గంపెడు మట్టి కూడా ఎత్తలేదని ధ్వజమెత్తారు. కేవలం రాజకీయాలకు మాత్రమే ఈ ప్రాజెక్టును వైకాపా ఉపయోగించుకొంటోందని ఆరోపించారు. తరతరాల కరువుకు శాశ్వత చిరునామాగా చెప్పుకునే రాయలసీమకు మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ ఎన్టీఆర్ ఇచ్చిన గొప్ప వరంగా హంద్రీనీవా ప్రాజెక్టును అభివర్ణించారు. సీమ సాగునీటి రంగానికి వెన్నెముకగా చెప్పుకునే ఈ ప్రాజెక్ట్ త్వరితగతిన పూర్తిచేసి అన్ని చెరువులు నింపాలని కోరారు. అప్పుడే సీమ శాశ్విత కరువు నివారణ సాధ్యమన్నారు.

ధోని ముక్కల కాలనీలో తాగడానికి నీటి సమస్య తీర్చండి

విశాలాంధ్ర గుంతకల్: ధోని ముక్కల రోడ్డు, ఇందిరమ్మ కాలనీలో తాగునీటి, వీధి దీపాల సమస్యలు తీర్చాలని సీపీఐ నాయకులు అధికారులను డిమాండ్ చేశారు. బుధవారం సిపిఐ పట్టణ పార్టీ ఆధ్వర్యంలో పరిశీలించారు. ధోనిముక్కల ప్రాంతంలో తాగునీటి వీధి దీపాలు శాశ్వత పరిష్కారం చేయాలని ఆ కాలనీలో ప్రజలతో మాట్లాడారు. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్ర స్వామి పట్టణ కార్యదర్శి గోపీనాథ్ మాట్లాడుతూ ఇందిరమ్మ కాలనీ 2008 సం.. లో ఏర్పడిందని 17 ఏళ్ల కాలం అయిన నేటికీ మంచినీటి సమస్య వీధి దీపాల సమస్యలను పరిష్కారం చేయలేదు.300 పై చిలుక ఇండ్లుకు తాగునీరు,వీధి దీపాలు లేక ఇబ్బంది పడుతున్నారు.వీరు దినసరి కూలీ పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుం టున్నారు. చాలీచాలని ఆకలితో అలమటిస్తున్నారు.

ఇటువంటి వాళ్లు మంచినీళ్లు కొనాల్సి వచ్చింది... తినడానికి తిండి లేని ఈ పేదలు మంచినీరు కొనగలే శక్తి ఉందా? అని అన్నారు ఇందరమ్మ కాలనీలో మున్సిపాలిటీ వారు వాటర్ ట్యాంకును నిర్మాణం చేసి ఉన్నారు. పక్కనే ఉన్న ఇండ్లకు తాగడానికి నీరు లేవు.మున్సిపల్ అధికారులు ఇందిరమ్మ కాలనీ ప్రజలను మనుషులుగా చూడటం లేదు.. మరి రాత్రిపూట విషపురుగులు సంచరిస్తూ ఉన్నాయి. గతంలో పసి పిల్లవాడు పాము కాటుకు గురై ప్రాణాలు వదిలాడు. ఇలాంటి కష్టాల్లో ఉన్నటువంటి ప్రజల యోగక్షేమాలు చూడవలసిన మున్సిపల్ అధికారులు నిమ్మకు నీరెత్తిన పద్ధతుల్లో వ్యవహరిస్తున్నారు.సిపిఐ పార్టీగా మున్సిపల్ అధికారులకు చేస్తున్నాం. ఈ ప్రాంతంలో ప్రజలకు అనుకూలంగా పబ్లిక్ కొళాయిలు వేసి, వీధి దీపాల ఏర్పాటు చేసి ప్రజలను సౌకర్యాలు కల్పించాలని, లేనిపక్షంలో సిపిఐ పట్టణ పార్టీ ఆధ్వర్యంలో పబ్లిక్ కుళాయిలు వేసి ప్రజలకు నీటి దప్పిక తీరుస్తామని మున్సిపల్ అధికారులకు హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో కార్యదర్శి రాము రాయల్ ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు సురేష్ సిపిఐ నాయకులు వినోద్ సిపిఎస్ సభ్యులు దాసరి శ్రీనివాసులు మధుసూర్ భాషా కాలనీ ప్రజలు పాల్గొన్నారు. రామూర్తి, సిబ్బంది,సచివాలయ సిబ్బంది ఇందిరమ్మ కాలానికి వచ్చి ప్రజల సమస్య విని. పరిష్కరిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు.

అన్ని పంటలకు మద్దతు ధరలు వెంటనే చెల్లించాలి

రైతు సంఘం సమన్వయ సమితి నాయకుల డిమాండ్ ..

విశాలాంధ్ర, అనంతపురం : అన్ని పంటలకు మద్దతు ధరలు వెంటనే చెల్లించాలని, రైతుల పంటల రుణమాఫీలు వెంటనే అమలు చేయాలని బుధవారం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద రాష్ట్ర రైతు సంఘం సమన్వయ సమితి పిలుపు మేరకు, రైతు సంఘం సమన్వయ సమితి నాయకులు రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిరుతల మల్లికార్జున, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఆర్. చంద్రశేఖర్ రెడ్డి, అఖిల భారత రైతు సంఘం జిల్లా కార్యదర్శి నాగరాజు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రైతుల ఆదాయం పెంచుతామని ఎన్నికల ముందు నరేంద్ర మోడీ చెప్పారని, ఎన్నికల్లో గెలిచిన తర్వాత వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ పద్ధతుల్లో వారికి అప్పజెప్పే ప్రయత్నం చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో మిర్చి వేరుశనగ, పప్పు సెనగ, పత్తి అన్ని కూడా గిట్టుబాటు ధరలు లేక ఇబ్బందులకు గురి అవుతున్నారు అన్నారు. సరైన గిట్టుబాటు ధర లేక గోడౌన్లలో, కళ్ళల్లో పెట్టుకుంటున్నారన్నారు. చంద్రబాబుకు చిత్తశుద్ధి ఉంటే మిర్చి ధర రూ.25 వేలుకు అందించాలన్నారు. మోడీ చంద్రబాబు రైతాంగ వ్యతిరేక విధానాలను నిరసిస్తున్నామన్నారు. చంద్రబాబు నాయుడు అన్నదాత సుఖీభవ పథకం కింద రూ 20 వేలు ఇస్తామన్నాడు.. ఇవాళ రబీ ఖరీఫ్ పంటలు కూడా వెళ్లిపోయిందన్నారు. నూతన వ్యవసాయ మార్కెట్ విధానాన్ని రద్దు చేస్తూ, విద్యుత్ సంస్కరణ అమలు చేయకుండా ఉండాలన్నారు. కార్పొరేట్ కంపెనీల రుణాలను రద్దు చేసిన కేంద్ర ప్రభుత్వం ఈరోజు రైతాంగ రుణాలను ఎందుకు మాఫీ చేయలేదన్నారు. 50 సంవత్సరాలు పైబడిన రైతులకు రూ. 10 వేలు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాయలసీమలో పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేసి రైతన్నకి నీరివ్వాలన్నారు. కార్యక్రమంలో రైతు సంఘ సమన్వయ సమితి నాయకులు చంద్రశేఖర్, వన్నారెడ్డి, నాయుడు, బండి రామకృష్ణ, వీ.కే కృష్ణుడు, ఏసు రత్నం, హరికృష్ణ, వీరనారప్ప, నాగప్ప, భాషా, రామాంజనేయులు, చంద్రశేఖర్ రెడ్డి, వెంకట్ రాముడు చంద్రప్ప పాల్గొన్నారు.

ఎన్టీఆర్ ఆశయాలు, కలల ప్రాజెక్టులను నిర్మించండి..

-అసెంబ్లీలో ఎమ్మెల్యే సునీత

విశాలాంధ్ర బ్యూరో, అనంతపురం : నియోజకవర్గంలో సాగు, తాగునీటి సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే పరిటాల సునీత కోరారు. బుధవారం ఆమె అసెంబ్లీలో సభ దృష్టికి నీటి సమస్యలను తీసుకెళ్లారు. దశాబ్దాలుగా కలలు కంటున్న నదుల అనుసంధానాన్ని నిజం చేసిన అపర భగీరథుడు సీఎం చంద్రబాబు అని అన్నారు. గోదావరి నదిలో యేటా వేల టిఎంసీల నీరు సముద్రంలో కలుస్తున్నాయని, దీంతో చంద్రబాబు గోదావరి- బనకచర్ల అనుసంధానం ద్వారా సీమకు జలహారం వేయాలని నిర్ణయించి కొత్త సాగునీటి ప్రాజెక్టుకు రూపకల్పన చేశారన్నారు. అయితే మా జిల్లాలోని అప్పర్ పెన్నార్ ప్రాజెక్టు, భైరవానితిప్ప ప్రాజెక్టుల నిర్మాణం గురించి గత ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. ఇది పూర్తయితే రాప్తాడు నియోజకవర్గంలో సుమారు 25 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరందుతుందన్నారు. హంద్రీనీవా లో భాగంగా రూ.804 కోట్ల వ్యయంతో జీడిపల్లి రిజర్వాయర్ నుంచి కృష్ణా జలాలను అప్పర్ పెన్నార్ ప్రాజెక్ట్ కు తీసుకొచ్చేందుకు 2014-19 మధ్య మా అభ్యర్థన మేరకు అప్పర్ పెన్నార్ ప్రాజెక్టుకు, భైరవానితిప్ప ప్రాజెక్టుకు కృష్ణా జలాలు తీసుకొచ్చేందుకు చర్యలు చేపట్టారన్నారు. వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా ఆగిపోయిన ఈ ప్రాజెక్టులు వీలైనంత త్వరగా పూర్తి చేసి రైతులను ఆదుకోవాలన్నారు.

సీపీఐ మహాసభలను జయప్రదం చేయండి..

విశాలాంధ్ర- రాయదుర్గం: ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటలు చేసే సీపీఐ పార్టీ ఈనెల 10 తేదీ నుండి ప్రారంభం వచ్చే నెల 8 తేదీ వరకు జరగబోయే మహాసభలను విజయవంతం చేయాలని సిపిఐ నియోజకవర్గం కార్యదర్శి నాగార్జున నాయకులకు పిలుపునిచ్చారు బుధవారం సిపిఐ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ రాయదుర్గం నియోజకవర్గం సభలు ముగించుకోని జరిగిందన్నారు సిపిఐ తాలూక మహాసభలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ ఆవిర్భావం నుంచి రైతాంగ, విద్యార్థి, నిరుద్యోగ, మహిళా సమస్యలపై పోరా టాలు చేశామని, మూడు నెలల నుండి ఇల్లులేని నిరుపేదలకు స్థలాలు కేటాయించి అర్హులైన లబ్ధిదారులకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలని, బొమ్మనహాల్ మండలం లో నేమకల్లు గ్రామ రైతులు పరిశ్రమల వల్ల పంటలు నష్టపోతున్న రైతులకు నష్ట పరిహారం ఇవ్వాలన్నారు. ఏఐవైఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్షులు కోట్రేష్ అనంతపురం జిల్లా కోశాధికారి ఆంజనేయులు సిపిఐ నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు నర్సింహులు ఏఐవైఎఫ్ తాలూక అధ్యక్షులు కుమార్ నాయకులు తేజ తదితరులు పాల్గొన్నారు.

కందులను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

విశాలాంధ్ర, శింగనమల : పుట్లూరు మండలంలోని గోపురాజ్ పల్లి, పుట్లూరు చింతలపల్లి, జి.సి.పల్లి, రైతులు పండించిన కందులను సొసైటీ ద్వారా కొనుగోలు జరుపకుండా కందులు తెచ్చిన రైతులను నాణ్యత లేవనే సాకుతో సొసైటీ అధికారులువెనక్కిపంపుతున్నాని సిపిఐ పొట్లూరు మండల కార్యదర్శి పెద్దయ్య దృష్టికి రావడంతో రైతుల తరపున మండల కార్యదర్శి పెద్దయ్య అధికారులతో మాట్లాడారు. బాబు చెప్పిన రైతు భరోసా 20వేల రూపాయలు ఇవ్వకపోయినా ప్రభుత్వం నుంచి ఎలాంటి సాయం అందకపోయినా వేలకు వేలు అప్పు చేసి పండించిన కందులను రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రం వద్దకి తీసుకొస్తే కొనుగోలు చేయకుండా చేయి తడపనందుకు నాణ్యత లేదని సొసైటీ అధికారి రామాంజినేయులు అడిగినంత డబ్బులు ఇవ్వలేదని ట్రాక్టర్‌లోంచి కిందికి దించిన కందుల ను నాణ్యత లేవనే సాకుతో వెనక్కిపంపడం ఎంతవరకు సమంజసం అన్నారు. రైతులను అవమానించే విధంగా మాట్లాడడం, అలాగే డబ్బులు ఎవరు ఎక్కువ ముట్ట చెపితే వారి ధాన్యాన్ని కొనుగోలు చేయడం మిగతా వారి ధాన్యాన్ని వెనక్కి పంపడం ఎంతవరకు కరెక్ట్ అని అగ్రికల్చర్ ఆఫీసర్ పై మండిపడ్డారు, రైతులను ఇబ్బంది పెడితే ఆందోళన చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు బాలు, దేవరాజు, రైతులు ఓబుల పతి, వెంకట కృష్ణారెడ్డి, పోల్ రెడ్డి, శివమ్మ, వెంకట శివుడు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ కల్లు గీత పనివారుల సంఘం ఎన్నిక

విశాలాంధ్ర, కూడేరు : అఖిలభారత్ కల్లు గీత పనివారుల సంఘం అనుబంధ సంఘం ను.బుధవారం కూడేరులో ఏర్పాటు చేశారు. వీరాంజి ఆధ్వర్యంలో కమిటీ సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. ఆఫీస్ బేరర్ అధ్యక్షులు కార్యదర్శి ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఆర్ బుగ్గప్ప కార్యదర్శిగా ఈ.వెంకటనారాయణ గౌరవాధ్య క్షులు కృష్ణమూర్తిగా నాగేంద్ర ఈ. ముత్యాలు ఈ. ఎర్రిస్వామి ఉపాధ్యక్షులుగా ఈ.రాజు సహాయ కార్యదర్శి ఈ .రాజు కమిటీ నెంబర్స్ 20 మందితో ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ.రఘుగౌడ్ హాజరయ్యి నారు కల్లుగీత పనివాళ్ళు ఎదుర్కొన్నటువంటి సమస్యల మీద టి.ఎఫ్టి .లైసెన్స్ దారుడికి గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఈత చెట్లు పెట్టుకోవడానికి ఎక్సైజ్ నుంచే ఈత విత్తనాలు ఇవ్వాలని, కల్లు గీత పనివారిలో సంఘంగుర్తింపు కార్డు ఇచ్చేంత వరకు పోరాటం చేస్తుందని టి.ఎ.ఎఫ్.సిలో మెంబర్‌గా చేర్చడానికి టెస్టింగ్ పెట్టించే విధంగా ఎక్సైజ్ వాళ్ళతో మాట్లాడి ఏర్పాటు చేస్తామని కార్మికులందరు ఐక్యమత్యంగా ఉండి మన సమస్యలు పరిష్కార దిశగా ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో. జిల్లా ఉపాధ్యక్షలు. డి.శంకరయ్య పాల్గొన్నారు

రోడ్డు ప్రమాదంలో విలేకరికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర, యాడికి పెద్దవడుగూరు మండలం అప్పేచెర్ల జాతీయ ప్రధాన రహదారిపై బుధవారం చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదంలో యాడికి మండల సాక్షి విలేఖరి శ్రీనివాసులు గౌడ్ తీవ్ర గాయాల పాలయ్యాడు వివరాల మేరకు చందన గ్రామం నుండి తన ద్విచక్ర వాహనంలో గుత్తి వైపు బుధవారం వేకువ జామున బయలుదేరి వెళ్లాడు అప్పేచెర్ల సమీపించగానే ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోగా ద్విచక్ర వాహనం అదుపు తప్పింది దీంతో శ్రీనివాసులు గౌడ్ మరో వ్యక్తి కింద పడ్డారు శ్రీనివాసులు గౌడ్‌కు తల ముఖం మీద తీవ్ర గాయాలు కాగా వెనక కూర్చున్న మరో వ్యక్తికి కాళ్లకు బలమైన గాయాలయ్యాయి పెద్దవడుగూరు సిపిఐ మండల కార్యదర్శి వెంకటరాముడు యాదవ్ పరిస్థితి విషమించడంతో తిరిగి కర్నూలు ఆసుపత్రికి ఓ ప్రైవేటు అంబులెన్సులో తరలించారు.

ట్రాక్టర్ బోల్తా పలువురికి గాయాలు

విశాలాంధ్ర, శింగనమల : శింగనమల నియోజకవర్గం పుట్లూరు మండలం చింతకుంట కడవకల్లు గ్రామాల మధ్య కూలీలతో వెళుతున్న ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడటంతో పలువురు కూలీలు గాయపడ్డారు, బుధవారం కూలీలతో వెళుతున్న ట్రాక్టర్ బోల్తా పడటంతో గాయపడ్డ వారిని హుటా హుటిన ఆసుపత్రికి తరలి తరలించి ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు,

ప్రతి రక్తపు బొట్టు.. ప్రాణాలను కాపాడుతుంది

విశాలాంధ-జెఎన్టియుఏ: ప్రతి రక్తపు బొట్టు.. ప్రాణాలను కాపడుతుంది అని ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాల ప్రిన్సిపల్ సి. జయచంద్ర రెడ్డి పేర్కొన్నారు. గురువారం కళాశాలలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. వైద్య బృందం ఆధ్వర్యంలో విద్యార్థులు రక్తదానాన్ని పెద్ద ఎత్తున చేశారు. అనంతరం విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో విభాగ్య అధిపతి యుగేందర్, రామకృష్ణారెడ్డి, ధీరేంద్ర బాబు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

బొమ్మనహార్ ఆస్పత్రి డీడీఓగా శ్రావణ్‌కుమార్

విశాలాంధ్ర, బొమ్మనహాళ్: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి డిడిఓ గా శ్రావణ్ కుమార్‌ను నియమించినట్లు జిల్లా వైద్యాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. స్థానిక ఆసుపత్రిలో వైద్యాధికారి విధులు సక్రమంగా నిర్వహించడం లేదని రోగులకు అందుబాటులో ఉండకుండా సిబ్బందితో కూడా సరిగ్గా ఉండడం లేదని ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో జిల్లా వైద్యాధికారులు విచారణ చేసి వైద్యాధికారిని డిడిఓగా తప్పించి డి. హీరేహాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డీడీఓ డాక్టర్ శ్రావణకుమారును బొమ్మనహాళ్ ఆసుపత్రి డిడిఓ బాధ్యతలను అనంతపురం డీఎంహెచ్ ఓ ఈబీ దేవి నియమిస్తున్నట్లు ఉత్వర్వులు జారీ చేసారు. దీంతో బుధవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పీహెచ్సీ హెల్త్ సూపర్వైజర్లుకు, ఏఎన్ఎంలకు, ఎంఎలెచ్పీలకు, స్టాప్ నర్సులతో సమావేశం నిర్వహించారు. డాక్టర్ శ్రావణకుమార్ మాట్లాడుతూ గర్భిణులను గుర్తించి మూడవ నెల నుంచే సరియైన పౌష్టికాహారం, ఆరోగ్య పరీక్షలు, టీకాలు, వ్యాక్సినేషన్పై అవగాహన కల్పించాలని సూచించారు. వైద్యాధికారి మల్లేశ్వరి పాల్గొన్నారు.

విద్యార్థినిలకు నాణ్యమైన ఆహారం అందించండి

విశాలాంధ్ర-తాడిపత్రి: విద్యార్థినిలకు నాణ్యమైన ఆహారం అందించాలని ఎస్సీ మాల కార్పొరేషన్ డైరెక్టర్ కొంకరి కమలమ్మ పేర్కొన్నారు. బుధవారం సింగనమల్ల నియోజకవర్గం కొర్రపాడు గ్రామం వద్ద ఉన్న అంబేద్కర్ గురుకుల పాఠశాలను ఎస్సీ మాల కార్పొరేషన్ డైరెక్టర్ కొంకరి కమలమ్మ సందర్శించింది. మొదటగా విద్యార్థినిలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పిల్లలను పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు తమ పిల్లల మాదిరిగా భావించాలని, నాణ్యమైన భోజనం, విద్య అందించాలన్నారు. విద్యార్థులు తమ తల్లిదండ్రుల కన్నా కలలను నెరవేర్చడానికి ఇష్టంతో కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయునిలు, విద్యార్థులు పాల్గొన్నారు.

అన్నా క్యాంటీన్‌ను సందర్శించిన కమిషనర్

విశాలాంధ్ర- తాడిపత్రి: పట్టణంలోని గాంధీ నగర్ లో ఉన్న అన్న క్యాంటీన్ ను బుధవారం మున్సిపల్ కమిషనర్ సబ్బి శివరామకృష్ణ సందర్శించారు. క్యాంటీన్ లో ఉన్న ఆహార పదార్థాలను, పరిసరాల పరిశుభ్రత పాటిస్తూ, ప్రజలకు పంపిణీ చేయాలన్నారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ క్యాంటీన్లోని అల్పాహారం తీసుకొని భుజించి, రుచి చూశారు. అలాగే పట్టణంలోని మురికి కాల్వలను, భూగర్భ మురికి కాల్వలను పలుచోట్ల పరిశీలించి, పట్టణంలో ఎక్కడైనా కానీ మురికి కాల్వలు ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ, పట్టణమంతా పరిశుభ్రంగా ఉంచాలని కార్మికులకు ఆదేశించారు. ఎల్ఐసి ఆఫీస్ పక్కలో ఉన్న ద్విచక్ర వాహన షోరూం యజమాని సిబి రోడ్డు ఆక్రమించి, రెండు అడుగులు ఎత్తు నిర్మాణం పరిశీలించారు. అక్రమంగా నిర్మించిన గోడను త్వరలో తొలగిస్తామ చెప్పారు.

నాటు సారా వద్దు- ఆరోగ్యమే ముద్దు..

కళాజాత బృందం వాహనం అన్ని గ్రామాల్లో ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలి.. జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

విశాలాంధ్ర-పుట్టపర్తి: జిల్లా వ్యాప్తంగా ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో నవోదయం 2.0 కార్యక్రమానికి సంబంధించి ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని దీనికై అధికారులు అందరూ క్షేత్రస్థాయిలో బాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లోని ప్రాంగణంలో ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కళాజాత బృందం ప్రచార రథాన్ని జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వం నాటు సారాను నిర్మూలించడానికి నవోదయం 2.0 కార్యక్రమాన్ని రూపొందించినట్లు తెలిపారు. నాటు సారా వల్ల జరిగే అనర్థాలపై కళాబృందం ప్రజల్లో చైతన్యం కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులందరూ పాల్గొనాల్సి ఉంటుందని పేర్కొన్నారు. గ్రామాలు పట్టణ స్థాయిలలో అవగాహన సదస్సులో ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా జిల్లాలో నాటు సారా వినియోగం వల్ల కలిగే నష్టాలను ఆరోగ్య ఇబ్బందులు సామాజిక, ఆర్థిక సమస్యలు వాటి ప్రభావాలపై ప్రజలు అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే నాటు సారా సేవించడం వల్ల జరిగే ప్రమాదాలు ప్రాణా నష్టం లాంటి విషయాలను ప్రజలు గుర్తించాలన్నారు. జిల్లాల నిర్వహించే ఈ బ్రోతర కార్యక్రమం పూర్తిస్థాయిలో అమలు కావాలని క్షేత్రస్థాయిలో ఉన్న అధికారులందరూ ప్రభుత్వ లక్ష్యాన్ని పూర్తి చేసే దిశగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు, ఎక్సైజ్ శాఖ సిఐలు, ఎస్సైలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శిక్షణకు విద్యార్థినులు సద్వినియోగం చేసుకోవాలి : డీఈఓ కృష్ణయ్య

విశాలాంధ్ర-కొత్తచెరువు : స్థానిక కొత్తచెరువులోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం సెల్ఫ్ డిఫెన్స్ అనే కార్యక్రమాన్ని డీఈఓ కృష్ణప్ప ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూపేష్ ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ సొసైటీ విజయవాడ వారి ఆధ్వర్యంలో సెల్ఫ్ డిఫెన్స్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని, బాలికలపై పెరుగుతున్న నేరాల సంఖ్యను దృష్టిలో ఉంచుకుని పాఠశాలల్లో వారికి ఆత్మరక్షణ శిక్షణ ఇస్తున్నామన్నారు. ఆత్మరక్షణ శిక్షణ అనేది అమ్మాయిలు తమ పరిసరాల గురించి మరింత అవగాహన కలిగి ఉండటానికి ఏ సమయంలోనైనా ఊహించని వాటికి సిద్ధంగా ఉండటానికి సహాయపడుతుందని అన్నారు. అలాగే అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ సమగ్ర శిక్ష దేవరాజు మాట్లాడుతూ ఆత్మరక్షణ శిక్షణ ద్వారా, బాలికలు మానసికంగా, మేథోపరంగా శారీరకంగా దృఢంగా మారడానికి, ఆపద సమయంలో తమను తాము రక్షించుకోవడానికి ఉపయోగ పడుతుందన్నారు. కీ చైన్, దుప్పట్, స్టోల్, మఫ్లర్లు, బ్యాగులు, పెన్/పెన్సిల్, నోట్‌బుక్ వంటి ఆత్మరక్షణ ఆయుధాలుగా ఉపయోగించుకునేలా అమ్మాయిలకు శిక్షణ ఇస్తున్నామన్నారు. కార్యక్రమాన్ని 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు బాలికల కోసం 478 పాఠశాలల్లో 33118 మంది విద్యార్థినిలు శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రూపేష్ ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ సొసైటీ మేనేజింగ్ డైరెక్టర్ రూపేష్ బాబు, సొసైటీ మాస్టర్లు హేమంత్, హెచ్ఎం నూర్జహాన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గిరిజన బాధితులకు తప్పక న్యాయం చేస్తాం : ఆర్డీఓ

విశాలాంధ్ర-ముదిగుబ్బ : మండలంలోని దొరిగల్లు పంచాయతీ పరిధిలో గల అడవి బ్రాహ్మణపల్లి తండాలో గిరిజనులు.. తమ పొలాన్ని ఆక్రమణదారులు అన్యాయంగా ఆన్లైన్లో నమోదు చేసి జీవనాధారం లేకుండా చేశారన్న ఫిర్యాదుతో పాటు వివిధ దినపత్రికలలో కథాంశాల మేరకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ ఇటీవల అడవి బ్రాహ్మణ పలితాండాలో విచారణ చేపట్టారు, అనంతరం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు ఫోన్ ద్వారా గిరిజన బాధితులకు న్యాయం చేయాలని కోరారు. ఈ మేరకు బుధవారం ఆర్డీఓ మహేష్ అడవి బ్రాహ్మణపల్లి తండాలో విచారణ చేపట్టారు. ఈ విచారణకు ముదిగుబ్బ ఎంఆర్ఓ నారాయణస్వామి, విఆర్వో జయరాములు, మండల సర్వేయర్ శివకుమార్ నాయక్ పాల్గొని సర్వే నంబర్లకు సంబంధించిన వాటిని ఆర్డీఓకి వివరించారు. అనంతరం బాధితులతో ఆర్డీఓ నేరుగా మాట్లాడారు. తప్పక న్యాయం చేస్తామని చెప్పారు. సర్వే నెంబర్ 18 58-5,7,9,10,11, 1809-2,1962, 1963-1,3 సర్వేయర్ పొలాలను స్వయంగా పరిశీలించారు. సర్వే నెంబర్‌లో ఉన్నవారు సాగులో ఉన్నారా? లేదా? ఎవరైనా అడ్డదారిన ఆన్లైన్లో నమోదు చేసుకున్నారా? అన్న వివరాల సమగ్ర నివేదిక ఎమ్మార్వో నుంచి వచ్చిన వెంటనే అందరికీ న్యాయం చేస్తామని ఆర్డీవో తెలిపారు.

పోలీస్ శాఖలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

విశాలాంధ్ర-పెనుకొండ: మార్చి 8వ తేదీన మహిళా దినోత్సవం సందర్భంగా బుధవారం పెనుకొండ డీఎస్పీ ఆధ్వర్యంలో మహిళా కానిస్టేబుళ్ల వార్డ్ / గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శులతో కలిపి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అలాగే వారికీ పెనుకొండ డీఎస్పీ వెంకటేశ్వర్లు పిల్లపైన, మహిళల పైన జరిగే నేరాల విషయంలో వెంటనే స్పందించి సత్వర న్యాయం చేయాలని తగిన సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో ఎస్సై వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలు వలసలు వెళ్లకుండా ఆపండి...

వ్యకాసం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు

విశాలాంధ్ర-పుట్టపర్తి: ఉపాధి హామీ కూలీలు వలసలు వెళ్లకుండా ఆపాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బాలస్వామి, కదిరప్ప పేర్కొన్నారు. బుధవారం వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర పిలుపు మేరకు డ్వామా పిడి కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ పేదలు వలసలు వెళ్లకుండా 200 రోజులు ఉపాధి పని దినాలు పెంచి, పని ప్రదేశాల్లో మౌలిక వసతులు కల్పించాలని, కనీస వేతనం 700 రూపాయలు ఇవ్వాలన్నారు. కూలీలకు తగిన వేతనం ఇవ్వడం లేదని పే స్లిప్స్ ఇవ్వకపోవడంతో చేసిన పనికి ఎంత కూలి వస్తుందో కూడా తెలియడం లేదన్నారు. పనిముట్లు లేక ఉపాధి కూలీలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు ఫోటోల విధానానికి స్వస్తి పలికి పని ప్రదేశాల్లో నీడ, నీరు,మజ్జిగ సౌకర్యం కల్పించాలన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాజకీయ కారణా లతో తీసివేసిన ఉద్యోగులను తిరిగి విధుల్లోకి తీసుకోవా లన్నారు. సిబ్బందిపై కక్ష సాధింపు వేధింపులు ఆపాలన్నారు. అనంతరం పీడీ విజయ ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు కుల్లాయప్ప, నాయకులు లక్ష్మీనారాయణ, చౌడప్ప, ముత్యాలప్ప, దాసు, సన్న పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

రీ సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలి : జేసీ

విశాలాంధ్ర-లేపాక్షి : పలు పంచాయతీలలో జరుగుతున్న రీ సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ అధికారులను సూచించారు. బుధవారం ఉదయం మండలంలోని మానేపల్లి కొండూరు లేపాక్షి గ్రామంలో రీ సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా జేసి మాట్లాడుతూ భూములను రీ సర్వే చేయడం వలన అటు రైతులకు, ఇటు ప్రభుత్వానికి ఇబ్బందులు ఉండవని, భూ తగాదాలను కొంతవరకు పూర్తి స్థాయిలో నివారించవచ్చని తెలిపారు. రీ సరేలో వచ్చిన సమస్యలు, గ్రౌండ్ వాలిడేషన్ వివరాలపై మండల సర్వేయరును అడిగి తెలుసుకున్నారు. తహసిల్దార్ సౌజన్యలక్ష్మి, ఏడిఏ అల్తాఫ్ అలీఖాన్, ఏఓ శ్రీలత. రెవెన్యూ, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు..

అర్జీదారులతో జాయింట్ కలెక్టర్.. లేపాక్షి తహసీల్దార్ కార్యాలయాన్ని జేసీ సందర్శించి కార్యాలయానికి వచ్చిన అర్జీదారుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యాలయ సిబ్బంది. విఆర్లతో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలు హౌసింగ్ ఫర్ ఆల్, హౌస్సైట్ రెగ్యులరైజేషన్, పొజిషన్ సర్టిఫికెట్లు, ఫ్రీహోల్డ్ వెరిఫికేషన్, ల్యాండ్ అలినేషన్ వెరిఫికేషన్ గురించి సూచనలిచ్చారు. అనంతరం కొండూరు గ్రామంలో మొక్కజొన్న, రాగి పంటలను పరిశీలించారు.

మారుతున్న కాలానికి అనుగుణంగా మహిళలు మారాలి

ఆడపిల్లలు మగ పిల్లలతో పోటీపడి చదువులో రాణిస్తున్నారు.. ఎస్పీ రత్న

విశాలాంధ్ర-కదిరి : మారుతున్న కాలానికి అనుగుణంగా మహిళలు మారాలని ఎస్పీ వి.రత్న అన్నారు. అంతర్జాతీయ మహిళా వారోత్సవాల సందర్భంగా బుధవారం పట్టణంలోని బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో పోటీ పడి ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థానంలో ఉన్నారని తెలిపారు. మహిళలకు వ్యక్తిగత స్వేచ్ఛ అనేదిచాలా ముఖ్య మన్నారు. సత్యసాయి జిల్లా నేరాల్లో రెండవ స్థానంలో ఉంద న్నారు. మహిళల పట్ల ఇప్పటికి ఆర్థిక అసమానతలు, అంట రానితనం, ఆర్థిక వ్యవస్థలో మార్పు రావాలన్నారు. రాజ్యాంగ బద్ధంగా మహిళలకు 33 శాతం రిజర్వేషన్ ఉన్నాయని ఆపదలో ఉన్న సమయంలో 100, బాల్య వివాహాలు జరిగిన సమయంలో 1908, సైబర్ క్రైమ్ మోసాలు జరిగితే 1930 డయల్ చేయాలని తెలిపారు. సేవ్ కదిరి పేరుతో అతి త్వరలో పట్టణంలో కొత్త టెక్నాలజీతో కూడిన సీసీ కెమెరాలు ఏర్పాటు, చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీవో వివిఎస్ శర్మ,ఎంపీడీవో పోలప్ప, న్యాయవాది గుప్తా, సిఐలు డీవీ నారాయణరెడ్డి, నిరంజన్‌రెడ్డి, సీడీపీఓ రాధిక, రెడ్స్ సంస్థ బానుజ తదితరులు పాల్గొన్నారు.

జీడిపల్లి నుంచి చిత్తూరు వరకు 565 కిలోమీటర్ల కాలువ వెడల్పు చేయాలి

విశాలాంధ్ర-బుక్కపట్నం: హంద్రీనీవా ప్రాజెక్టు కాలువ పనులు వెంటనే నిలుపుదల చేసి జీడిపల్లి నుంచి చిత్తూరు వరకు కాలువలు వెడల్పు చేయాలని ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాసులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని జానకంపల్లి గ్రామ సమీపంలో లైనింగ్ పనులను పరిశీలించారు. హంద్రీనీవా కాలవలను వెడల్పు చేయకుండా లైనింగ్ పనులు చేయడం సరికాదన్నారు. హంద్రీనీవా కాలువ మాల్యాల నుండి జీడిపల్లి వరకు ఉన్న ప్రధాన కాలువ సామర్థ్యం 3850 క్యూసెక్కులకు పరిమితం కాగా, ఈ కాల్వ పనులు చేయడానికి ప్రభుత్వం జారీ చేసిన జీవోను వెంటనే రద్దు చేయాలని తెలిపారు. హంద్రీనీవా మెయిన్ కాలం నుండి పిల్ల కాలువలు ఏర్పాటు చేసి రాయలసీమలోని నాలుగు జిల్లాలలో 6,02,500 ఎకరాలకు కొత్త ఆయకట్టు ద్వారా నీరు అందించాలని, జీడిపల్లి నుంచి చిత్తూరు వరకు 560 కిలోమీటర్ల కాలువ వెడల్పు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జలసాధన సమితి ఉమ్మడి జిల్లాల ప్రధాన కార్యదర్శి గంగిరెడ్డి, రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు కాసిం జలసాధన సభ్యులు నవీన్, జమీల్, ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

కామన్ పీజీ ఎంట్రన్స్ టెస్ట్ విధానాన్ని రద్దు చేయాలి..

విశాలాంధ్ర-హిందూపురం : పీజీ విద్యార్థులకు శాపంగా మారిన జీవో 77న రద్దుచేసి ఫీజు రియంబర్సుమెంట్ అందించాలని, కామన్ పీజీ ఎంట్రన్స్ టెస్ట్ విధానాన్ని రద్దు చేయాలని హిందూపురం తహసిల్దార్‌కు ఏఐఎస్ఎఫ్ నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు నరసింహమూర్తి మాట్లాడితూ, గత ప్రభుత్వం కామన్ పీజీ ఎంట్రన్స్ టెస్ట్ విధానాన్ని తీసుకురావడం వలన యూనివర్సిటీ కేంద్రంలో విద్యార్థులు లేక కొన్ని డిపార్ట్మెంట్లు మూసివేయాల్సిన పరిస్థితుందని, జీవో 77 వల్ల దాదాపు 10 లక్షల మంది విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతూ, ఆవేదనకు గురవుతున్నారాన్నరు. అదేవిధంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు వెంకటేష్, మహేష్, నరేంద్ర, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

పంట రుణాలను రెన్యువల్ చేసుకోండి

విశాలాంధ్ర-ధర్మవరం: మండలంలోని గొట్లూరు పిఎసిఎస్ సింగిల్ విండో సొసైటీలో స్వల్పకాలిక పంట రుణాలు దీర్ఘకాలిక రుణాలు తీసుకున్న రైతులు వడ్డీ కట్టి ఈనెల 20వ తేదీ లోపల రెన్యువల్ చేసుకోవాలని సీఈఓ నారాయణస్వామి, సంఘం పిక్ లీలావతిమ్మ తెలిపారు. బుధవారం వారు మాట్లాడుతూ సకాలంలో రుఉణాలు చెల్లించిన రైతులకు ప్రభుత్వం వారు ఇచ్చు రాయితీ పొందచ్చని తెలిపారు. 1-బి మీ సేవలో తీసుకొని, ఆధార్ కార్డ్ జిరాక్సు రెండు, పట్టాదార్ పాసుబుక్కు జిరాక్స్, రెండు పాన్ కార్డు జిరాక్సులు రేషన్ కార్డు జిరాక్సు, ఓటర్ కార్డ్ జిరాక్సు కలర్ ఫోటోలు నాలుగు తీసుకొని సంగం సీఈఓ ను సంప్రదించాలని తెలిపారు.

గుండె జబ్బులపై అవగాహన ఉండాలి

విశాలాంధ్ర-ధర్మవరం: గుండె జబ్బుల అవగాహన ఉంటే మన ఆత్మీయులను కాపాడుకునే అవకాశం ఉందని స్పందన ఆస్పిటల్ అధినేత డాక్టర్. బషీర్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ సంవత్సరంలో 18.6 మిలియన్ల మరణాలకు గుండె జబ్బులే కారణమని స్పష్టం అవుతోందన్నారు. గుండె కండరాలకు రక్తం సరఫరా మూసుకుపోయి కండరాలు దెబ్బతిన్నప్పుడే గుండెపోటు రావడం, విపరీతమైన చాతినొప్పి ,గందరగోళంగా అనిపించడం, చెమటలు పట్టడం, ఎడమచేతివైపు దవడలో నొప్పి, ఆయాసము, స్పృహ కోల్పోవడం జరుగుతుందని తెలిపారు. ఒక్కొక్కసారి గుండె కొట్టుకునే తీరులో కూడా మార్పులు రావడం జరుగుతాయని తెలిపారు. శరీరానికి వ్యాయామం తప్పనిసరి అని తెలిపారు. ఈ గుండె పోటులకు సమస్యను బట్టి ఒక్కో వయసులో ఆయా జబ్బులకు శాస్త్ర చికిత్స నిర్వహించడం, కృత్రిమ కవటాలను అమర్చడం జరుగుతుందని తెలిపారు. ధూమపానం, మద్యపానం వంటి ప్రమాదకరమైన అలవాట్లకు దూరంగా ఉండాలని, ఊబకాయం రాకుండా జాగ్రత్తపడి, బిపి, షుగర్ లాంటి జబ్బులను కఠినంగా నియంత్రించుకోవడం ద్వారా గుండె జబ్బుల దుష్ఫలితాలను దూరం చేసుకునే అవకాశం కలదని తెలిపారు.

ఆరవ తరగతి ప్రవేశాలకు ఆహ్వానం

విశాలాంధ్ర-ధర్మవరం: ఆరవ తరగతి ప్రవేశానికి ఏపీ మోడల్ స్కూల్లో 2025-26 సంవత్సరం ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవాలని ఆ స్కూలు ప్రిన్సిపాల్ ఆర్.పద్మశ్రీ తెలిపారు. బుధవారం మాట్లాడుతూ ఏప్రిల్ 20వ తేదీ ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు ప్రవేశ పరీక్ష ఉంటుందని, పరీక్ష ఫీజులలో ఎస్సీ/ఎస్ టి వారికి 75 రూపాయలు, ఓసి, బీసీ విద్యార్థులకు 150 రూపాయలు ఉంటుందని తెలిపారు. ఈనెల 31వ తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. మరిన్ని వివరాలకు సెల్ నెంబర్ 798117156877 99004659, 6305974274కు గాని సంప్రదించాలన్నారు.

చలో పిఠాపురం విజయవంతం చేయండి

విశాలాంధ్ర-ధర్మవరం: ఈనెల 14న శుక్రవారం పిఠాపురం, చిత్రాడలో జరగబోవు జనసేన పార్టీ 12 వ ఆవిర్భావ దినోత్సవానికి జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు, వీర మహిళలు ప్రతి ఒక్కరూ తరలిరావాలని జనసేన పార్టీ 9వ వార్డు ఇంచార్జ్ చిన్నూరు కొండా దుర్గమ్మ, 8వ వార్డు ఇంచార్జ్ అడ్డగిరి శ్యామ్ కుమార్ తెలిపారు. బుధవారం వారు మాట్లాడుతూ ఈ ఆవిర్భావ దినోత్సవానికి ముఖ్య అతిథులుగా జనసేన పార్టీ వ్యవస్థాపకులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ హాజరవుతున్నారన్నారు. జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, హిందూపురం పార్లమెంటు సమన్వయకర్త చిలకమ్ మధుసూదన రెడ్డి ఆధ్వర్యంలో వారి ఆదేశాల ప్రకారం ప్రతి ఒక్కరూ తరలిరావాలన్నారు.

బీజేపీలోకి చేరికలు..

విశాలాంధ్ర-ధర్మవరం: మండల పరిధిలోని పోతులనాగేపల్లికి చెందిన బీసీ నాయకుడు, ప్రముఖ సంఘసేవకుడు తలారి లక్ష్మీనారాయణ, తన అనుచరులతో కలిసి బుధవారం బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ నియోజకవర్గ ఇన్చార్జ్ హరీశ్ బాబు కండువా కప్పి, తలారి లక్ష్మీనారాయణను, వారి అనుచర వర్గాన్ని పార్టీలోకి స్వాగతించారు. ఈ కార్యక్రమంలో హరీశ్ బాబు మాట్లాడుతూ, "ప్రధాని నరేంద్ర మోదీ ఆశయాలు, ఆయన దృష్టి, మంత్రి సత్య కుమార్ యాదవ్ పట్టణంలో చేస్తున్న అభివృద్ధి చర్యలను చూసి లక్ష్మీనారాయణ, వారి అనుచరవర్గంతో బీజేపీలో చేరడం సంతోషించదగ్గ విషయమని తెలిపారు. పోతులనాగేపల్లిలో మార్పు తీసుకురావాలని ఉద్దేశించారని" అన్నారు. తలారి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, "భవిష్యత్తులో మంత్రి సత్య కుమార్ యాదవ్ బలమైన నాయకత్వంలో ధర్మవరం అభివృద్ధి చెందుతుంది కావున బీజేపీలో చేరడం నాకు సంతోషంగా ఉంది" అని చెప్పారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జింక చంద్రశేఖర, రూరల్ అధ్యక్షులు గొట్లూరు చంద్ర, బీజేపీ నాయకులు డోలా రాజారెడ్డి, అంగజాల రాజు, శ్యామ్ రావు, కృష్ణాపురం జమీర్, సాకే ఓబులేష్, కంచపు నారప్ప, డి.చెర్లోపల్లి నారాయణస్వామి, బిజెపి మహిళా నాయకురాలు కంచం లీలావతి పాల్గొన్నారు.

పాఠశాలల అడ్మిషన్లను అడ్డుకోండి



విశాలంధ్ర-ధర్మవరం: పట్టణంలో విద్యా సంవత్సరం పూర్తి కాకముందే ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి పలు పాఠశాలల్లో అడ్మిషన్లు ప్రారంభం కావడంతో పాటు పెద్దపెద్ద ఫ్లెక్సీలతో పట్టణ ప్రాంతాలలో ఏర్పాటు చేసిన వాటిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఏఐఎస్బి జిల్లా ప్రధాన కార్యదర్శి పోతులయ్య, ఏఐఎస్ఓ రాష్ట్ర నాయకులు నిరంజన్, ఏఐఎస్బి జిల్లా అధ్యక్షులు జగదీష్ మండల విద్యాశాఖ అధికారి గోపాల్‌నాయక్ వినతిపత్రాన్ని అందజేశారు. ఇప్పటికే పలు పాఠశాలల యాజమాన్యం కరపత్రాలను ఇంటింటా పంపిణీ చేస్తున్నారని, తల్లిదండ్రులను మభ్యపెడుతూ వేలాది రూపాయల ఫీజులు వసూలు చేసుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారని, కరువు జిల్లా అయినప్పటికీ, ఉమ్మడి అనంతపురం జిల్లాలో పేద మధ్యతరగతి కుటుంబాల తల్లిదండ్రులే ఉన్నందున మోసపోయే ప్రమాదం ఉందన్నారు. అక్రమ అడ్మిషన్లకు పాల్పడుతున్న ప్రైవేటు విద్యా సమస్యలపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐఎస్ఓ జిల్లా కార్యదర్శి నవీన్, ఏఐఎస్బి నాయకులు భరత్, కిషోర్, మురళి, రాజు తదితరులు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు

విశాలాంధ్ర-గుడిబండ : మడకశిర ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కొంకల్లు కృష్ణమూర్తి రాష్ట్ర బీసీ,జౌళి శాఖ మంత్రి సవితమ్మను మర్యాదపూర్వకంగా కలిసారు. ఇటీవల పట్టభద్రుల ఎన్నికల్లో విజయం సాధించిన సందర్భంగా మంగళగిరిలో నిర్వహించిన విజయోత్సవ సభలో పాల్గొని అనంతరం మంత్రి సవితమ్మతో మడకశిర ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధిపై చర్చించారు.

అగళిలో రేపటి నుంచి టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నీ

విశాలాంధ్ర-అగళి : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం నుంచి మూడు రోజులపాటు అగళి ప్రీమియర్ లీగ్ టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. 8 జట్లు పాల్గొంటాయని తెలిపారు. విజేతలకు మొదటి బహుమతి కింద గ్రీన్ భారత్ ఫౌండేషన్ అధ్యక్షులు సివిల్ ఇంజనీర్ కోడిపల్లి కామరాజు రూ. 30 వేలు, రెండవ బహుమతి రూ. జడ్పిటిసి ఉమేష్ రూ.15 వేలు, మూడో బహుమతి ఎస్ఎల్ఎన్ వెల్డింగ్ షాప్ యజమాని మూర్తి రూ.10 వేలు అందించనున్నారు. క్రికెట్ కిట్ రంగేగౌడ్, మూర్తి హనుమంతరాయప్ప వెంకటేష్‌లు క్రికెట్ క్రీడాకారులకు అన్నదానం, నీడ సౌకర్యాన్ని రాఘవేంద్ర హార్డ్వేర్ అండ్ బిక్స్ హరీష్, రామాపురం గిరిష్ తాగునీటి సౌకర్యం కల్పించనున్నారు.

సోమగట్టలో ఎన్టీఆర్ ఆరోగ్య రథం సేవలు

విశాలాంధ్ర-చిలమత్తూరు: ప్రియతమ నాయకుడు హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు ఎన్టీఆర్ ఆరోగ్య రథం బుధవారం ఉదయం చిలమత్తూరు మండలం సోమగట్ట గ్రామ పంచాయతీలోని. చెరువు ముందర పల్లి గ్రామంలో ప్రజలకు ఆరోగ్యవైద్య సేవలు అందించారు. హాజరైన వారందరికీ మందులు ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో పంచాయతీ టీడీపీ సీనియర్ నాయకుడు పి.తిప్పారెడ్డి. వై.రామాంజనేయులు. బాలాజీరెడ్డి. నారాయణప్ప. రంగయ్య. నాగరాజు, టీడీపీ కుటుంబ సభ్యులు బాలయ్య అబిమానులు పాల్గొన్నారు.

ఏపీఎంపీఏ వార్షికోత్సవ సదస్సుకు ఎమ్మెల్యేకు ఆహ్వానం

విశాలాంధ్ర-హిందూపురం : అనంతపురంలో ఈనెల 25న జరగనున్న ఉమ్మడి అనంతపూరం జిల్లా ప్రైవేట్ మెడికల్స్ ప్రాక్టీషనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (గ్రామీణ ప్రైవేట్ వైద్యులు) 30వ వార్షికోత్సవ వేడుకలకు హాజరుకావాలని కోరుతూ, ఏపిఎంపిఏ రాష్ట్ర అధ్యక్షుడు జి.ఎస్. ప్రసాద్, కార్యదర్శి సుధాకర్, జాయింట్ సెక్రెటరీ వై.డి.వర్మ, హిందూపూరం డివిజన్ అధ్యక్షుడు గోవిందరాజులు, ట్రెజరర్ ఆంజనేయులు, కన్వీనర్ షబ్బీర్ భాష హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు ఆహ్వానించే పత్రికను ఎమ్మెల్యే పిఏ బాలాజీకి అందజేశారు. హిందూపురంలోని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ స్వగృహానికి వెళ్లి ఆహ్వాన పత్రిక అందజేశారు.

ప్రతి దాన్ని మంత్రికి ఆపాదించొద్దు

విశాలాంధ్ర-పెనుకొండ : ముదిగుబ్బ ఎంపీపీ ఆదినారా యణ ఎన్నికల ముందు బీజేపీలో చేరారు. సత్య కుమార్ యాదవ్ విజయం కోసం పని చేసారు. ఆయనలా పార్టీలో చేరి మంత్రి విజయానికి కృషి చేసిన వాళ్ళు చాలా మంది ఉన్నారు. ఈ రోజు మంత్రి కారులో, మంత్రి వెంట తిరిగినంత మాత్రాన ఆయన వ్యవహారాలకు మంత్రికి ఏమిటి సంబంధ మని బీజేపీ జిల్లా అధ్యక్షులు జియం శేఖర్ ప్రశ్నించారు. ఆదినారాయణది అన్యాయమని తెలితే పార్టీ వైపు నుండి తప్పకుండా క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామన్నారు. ఏ పార్టీ వారైనా విమర్శించే ముందు వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని పేర్కొన్నారు. పేదలకు అన్యాయం జరిగితే ఎంత వరకు అయినా పోరాడే మనస్తత్వం కలిగిన వ్యక్తి మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. ఆదినారాయణ విషయం మంత్రికి కానీ పార్టీకు ఎటువంటి సంబంధం లేదన్నారు.

కాసులు లేనిదే విద్యుత్ కనెక్షన్ రాదు

విశాలాంధ్ర -నంబులపూలకుంట: మండల విద్యుత్ శాఖలో అవినీతి పాతుకు పోయిందని ఆ శాఖకే చెందిన లైన్‌మెన్ రవి శంకర్ రెడ్డి ఆరోపించారు. బుధవారం స్థానిక విద్యుత్ కార్యాలయంలో జూనియర్ లైన్ మెన్ గ్రేడ్ 2 ఆంజనేయులు కి లైన్ మెన్ రవి శంకర్ రెడ్డి కి మధ్య విద్యుత్ కొత్త కనెక్షన్ ఆన్లైన్ చేయడంపై వాగ్వాదం చోటు చేసుకుంది. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ కొరకు రెండు నెలల నుంచి దరఖాస్తు చేసి ఉన్నామని,డబ్బులు కూడా చెల్లించామని , కానీ ఇంత వరకు ఆన్లైన్ చేయలేదని తెలిపారు. ఒక ప్రక్క రైతుల నుండి ఒత్తిడి ఎక్కువ అవడంతో కార్యాలయంలో కంప్యూటర్ విధులు నిర్వహిస్తున్న జూనియర్ లైన్ మెన్ గ్రేడ్ 2 ఆంజనేయులు ని సంప్రదించగా ఏమి చేసుకుంటావో చేసుకో అని నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చాడని తెలిపారు. తన పరిధిలోని ముగ్గురు రైతుల వ్యవసాయ కనెక్షన్ కోసం రూ.3 వేలు అప్పుడే చెల్లించానని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న జూనియర్ లైన్‌మెన్ పై చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను కోరారు. జవకల పంచాయతీలో బోరు బావి లేకున్నా లంచం తీసుకుని నాలుగు ఫోల్లు, వైరు, ట్రాంఫార్మర్ ఇచ్చాడని, పంటలు పండించే రైతులకు అన్యాయం చేస్తున్నాడని ఆరోపించారు.

నేరాలు- నియంత్రణపై వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర-రొళ్ల: మండల పరిధిలోని ఆవినకుంట గ్రామంలో గల కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో బుధవారం మహిళలపై జరుగుతున్న నేరాలు వాటిని ఎలా నియంత్రించాలి అనే అంశంపై బాలికలకు స్థానిక ఎస్సై వీరాంజనేయులు ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. తేజశ్రీ,ప్రథమ బహుమతి అర్చన ద్వితీయ బహుమతి,మోక్షిత తృతీయ బహుమతిని పొందారు. చిత్రలేఖనం పోటీల్లో ప్రథమ బహుమతి తేజశ్రీ,ద్వితీయ బహుమతి నిర్మల,తృతీయ బహుమతి వీణలు అందుకున్నారు పాఠశాల ఎస్.ఓ మున్వర్ జాన్, కానిస్టేబుల్ దిలీప్, పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

విశాలాంధ్ర-ధర్మవరం: వెంకట తిమ్మాపురం గ్రామంలో గుజ్జల చిన్న నారాయణ (51) సెల్ ఫోన్‌కు ఛార్జింగ్ పెట్టేందుకు బాత్రూంకు వెళ్లగా, అక్కడే ఉన్న హీటర్ తగిలి విద్యుత్‌ఘాతానికి గురయ్యాడు. కుటుంబ సభ్యులు ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్తుండగా మార్గమధ్యలోనే మృతి చెందాడు. మృతునికి భార్య ఈరమ్మ ఇద్దరు కుమారులు కలరు. రూరల్ పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

ఉచిత కంప్యూటర్ శిక్షణ తరగతులు

విశాలాంధ్ర-ధర్మవరం: రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, ధర్మవరంలో స్కిల్ హబ్‌ను ఏర్పాటు చేశామని ప్రిన్సిపల్ జె.వి సురేష్ బాబు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి బి. హరి కృష్ణ తెలియజేశారు. ఇందులో ఈనెల 10వ తేదీ నుండి ఇంజనీరింగ్ టెక్నికల్ సపోర్ట్ కోర్సును ప్రారంభిస్తామన్నారు. ఇంటర్ పాస్, డిగ్రీ , పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేసి ఆసక్తి కల్గిన యువతీ యువకులు నమోదు చేసుకోవాలన్నారు. తదుపరి వివరాలకు 9182288465 నంబర్లకు లేదా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నేరుగా సంప్రదించాలని తెలిపారు. శిక్షణ అనంతరం ఉద్యోగం అవకాశం కల్పించడం జరుగుతుందని తెలియచేసారు.

సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ హ్యాండ్ బాల్ పోటీల్లో పాల్గొన్న మంగళకర విద్యార్థి

విశాలాంధ్ర-పుట్టపర్తి : పుట్టపర్తి మండలంలోని జగరాజుపల్లి మంగళకర డిగ్రీ కళాశాలలో బి.కాం.ద్వితీయ సంవత్సరం చదువుచున్న జి.శ్రీనాథ్ సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ హ్యాండ్ బాల్ టోర్నమెంటులో పాల్గొన్నాడు. శ్రీనాథ్ ఎస్.కె.యూనివర్సిటీ జట్టు తరపున తమిళనాడు రాష్ట్రంలోని సేలం పెరియార్ యూనివర్సిటీలో ఫిబ్రవరి 28 నుంచి మార్చి02 వరకు జరిగిన హ్యాండ్ బాల్ టోర్నమెంట్ లో ఆడారు. ఈ సందర్భంగా మంగళకర విద్యాసంస్థల మేనేజింగ్ ట్రస్ట్ సురేష్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ట్రస్ట్ ఆర్యప్రకాష్ ,ఏవో జయచంద్రారెడ్డి,ప్రిన్సిపాల్ రమేష్ బాబు, అధ్యాప బృందం, పీడి. శ్రీనివాసులు క్రీడల్లో పాల్గొన్న విద్యార్థిని అభినందించారు.

అంగన్వాడీ సెంటర్ల తనిఖీ ..

విశాలాంధ్ర-గోరంట్ల: మండలంలోని మందలపల్లి సెక్టార్‌లోని కరావులపల్లి, కరవులపల్లి తాండ, మందలపల్లిలోని అంగన్వాడి సెంటర్లను సోమందేపల్లి ఐసీడీఎస్ సిడిపిఓ రాజేశ్వరి ఆకస్మికంగా తనిఖీ చేశారు. సెంటర్లలో రికార్డులను పరిశీలించారు, గ్రామాల్లో హౌస్ విజిట్స్‌లో బాగంగా లబ్దిదారుల ఇళ్లకు వెళ్లి గర్భిణులు,.. బాలింతలు, తల్లులతో ఐసీడీఎస్ సేవలపై మాట్లాడారు. అంగన్వాడీ కార్యకర్తలు గ్రామంలో సక్రమంగా విధులు నిర్వహించాలని, సకాలంలో లబ్దిదారులకు సరుకులు పంపిణీ చేయాలని, కేంద్రాల్లో ప్రీస్కూల్ కార్యక్రమాలు బాగా నిర్వహించాలని సూచించారు. ఆమె వెంట ఐసీడీఎస్ సూపర్వైజర్ నాగరాణి పాల్గొన్నారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, గురువారం 06, మార్చి 2025

నార్పల బస్టాండ్ కలగానే మిగిలేనే..!

రోడ్లపైనే జనం పడిగాపులు

విశాలాంధ్ర - నార్పల : అదిగో, నార్పల బస్టాండ్.. ఇదిగో వచ్చే నెలలో, రేపటి నెల ప్రారంభించేస్తాం. బస్టాండ్ నిర్మించడంలో ఆలస్యం లేదు మాపార్టీ హామీ నెలబెట్టుకుంటుంది. అంటూ చెప్పడం తప్ప గత కొన్ని సంవత్సరాల నుంచి రాజకీయ పార్టీలు ఊరిస్తూనే ఉన్నాయి. ఏ పార్టీ ప్రభుత్వం వచ్చి నా కలగానే మిగులుతోంది తప్ప, అమలుకు నోచుకోవడం లేదు. నార్పల బస్టాండ్ ఏర్పాటు జరిగింది లేదు.మండల ప్రజలే కాకుండా వివిధ గ్రామాల నుంచి ప్రజలు సైతం ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తూనే ఉన్నా వారి ఆశలు ఫలించడంలేదు. అధికారులు, పాలకులు హడావుడి చేయడం తప్ప నార్పల బస్టాండ్ ప్రారంభానికి నోచుకోలేదు. అధికారం రాగానే ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీబస్టాండ్ నిర్మిస్తాను హడావిడి చేయడం తప్ప బస్టాండ్ ఊసే లేకుండా పోయింది. పరీక్షల సమయంలో విద్యార్థులు, బస్టాండ్ నిర్మాణం లేకపోవడంతో ఎండలోనే బస్ కోసం ఎదురు చూడవలసిన పరిస్థితి ఏర్పడింది. మహిళలు, వృద్ధులు ప్రయాణికులు ఎండకు ఎండుతూ రోడ్లపైనే ప్రయాణికులు బస్సుల కోసం పడిగాపులు కాయాల్సి వస్తోంది. బస్టాప్‌లలో షెల్టర్ కూడా లేకపోవడంతో ఎండలో అల్లాడిపోతున్న ప్రయాణికులు. బస్ షెల్టర్ ఏర్పాటు చేయాలని పాలకులను, అధికారులను కలసి విన్నవించిన ఎలాంటి ఫలితం ఉండటం లేదని స్థానికులు వాపోతున్నారు. ప్రభుత్వాలు మారినా మండల కేంద్రంలో బస్టాండ్ ఏర్పాటు కల నెల వేరడం లేదు. రానున్న రెండు నెలల్లో ఎండలు మరింత ముదిరే ప్రమాదం ఉందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.చౌరస్తా వద్ద ప్రయాణికులకు నిలువునా నీడ లేకపోవడంతో ఎండలోనే, షాప్‌ల ముందు, ఎక్కడ నీడ ఉంటే అక్కడ నిలబడి తలదాచుకుని దుస్థితి నెలకొంది. ప్రస్తుతం ఎండలు వేడిమికి ప్రయాణికులు చిన్నపిల్లలు, ముసలి వాళ్లు ఉండడంతో ఎండ వేడిమికి తట్టుకోలేక ఆరోగ్య సమస్యలు వచ్చేందుకు పరిస్థితులు మెండుగా ఉన్నాయి అని నిలబడిన ప్రయాణికులు అంటున్నారు. కొందరు ఎండ తీవ్రత తట్టుకోలేక ప్రయాణికులు కిందికి పడిపోతున్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ బస్టాండ్ నిర్మాణం చేపడతారా లేకపోతే గాలికి వదిలేస్తారా! వేచి చూడాలి.

పేదలను రోడ్డుపాలు చేయొద్దండి

విశాలాంధ్ర - గుంతకల్ : పట్టణంలో స్థానిక తిలక్ నగర్ వేద హాస్పిటల్ ఎదురుగా మున్సిపాలిటీ స్థలం బయట ఉన్న చిన్న చిన్న బంకులు వేసుకొని సంవత్సరానికి 2,400 మున్సిపల్ గుత్తా చెల్లిస్తు బంక్ మీదే ఆధారపడి జీవనం చేస్తున్న పేద కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాల్సింది పోయి గుంతకల్ కమిషనర్ నిర్దార్చినంగా బంకులు తొలగిస్తామని మున్సిపల్ సిబ్బంది సచివాలయం సిబ్బంది పోలీస్ వారు బంకులు తొలగించే ప్రయత్నించగా సిపిఎం, కాంగ్రెస్, దళిత సంఘాలు నాయకులు అడ్డుకొని గుంటకల్ పట్టణంలో అనేక రిజర్వ్ స్థలాలు ఆక్రమణకు గురైన అక్రమంగా మున్సిపాలిటీ సైట్ లో ఆక్రమించుకున్నారు మైన్ రోడ్లో రోడ్డు స్థలం ఆక్రమించుకొని పెట్టుకున్నారు ఇలాంటివి తొలగించడం కమిషనర్ పేదలు వేసుకున్న చిన్న బంకులను తొలగిస్తారు అంటే ఎంత దుర్మార్గం. అని అన్నారు నాయకులు బంకులు పెట్టుకున్న పేదలు రోడ్డుమీద కూర్చొని రాస్తారోకో చేయడం జరిగింది. భారీగా ట్రాఫిక్ జాం కావడంతో పోలీసు వారు జోక్యం చేసుకొని మున్సిపల్ అధికారులను వెనక్కి పంపించడం జరిగింది. ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్ స్పందించి పేదవారు వేసుకున్న చిన్న బంకులను తొలగించకుండా ఉండాలని మీరు రిజర్వుడు స్థలంలో డెవలప్మెంట్ చేసేకి మొదలు పెట్టిన వెంటనే మా బంకులు తొలగించడానికి మేము సిద్ధంగా ఉన్నామని అధికారులకు తెలియజేశారు. అంతవరకు మా జీవనం కొనసాగడానికి ఈ బంకులే మాకు బతుకు తెరువు అని పేదలు వాపోయారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు బంకులు పెట్టుకున్న మల్లేశ్వరి,మంజు,శంకర్,కసాపురం రాజు, బలరాం,మంగమ్మ,లోకన్న, సిపిఎం పార్టీ నాయకులు. సిపిఎం జిల్లా నాయకులు . శ్రీనివాసులు, మారుతి ప్రసాద్, సాకే నాగరాజు, కసాపురం రమేష్,సురేంద్ర,వెంకీ, షాబీర్,శ్రీనాథ్, రాజేష్,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మహేంద్ర,ఎస్సీ ఎస్టీ నాయకులు జెన్నె మస్తాన్ తదితరులు నాయకులు పాల్గొన్నారు.

గోరంట్ల మాధవ్‌కు సంఘీభావం

విశాలాంధ్ర - ఉరవకొండ : విజయవాడ సైబర్ క్రైమ్ పోలీసులు హిందూపురం మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్‌కు ఒక కేసు నిమిత్తం ఇటీవల నోటీసులు ఇవ్వడం జరిగింది. ఆయన బుధవారం విజయవాడకు బయలుదేరుతున్న సందర్భంలో ఉరవకొండ నియోజకవర్గం వైఎస్ఆర్సిపి నాయకులు గోరంట్ల మాధవ్ కు సంఘీభావం తెలుపుతూ ర్యాలీగా వెళ్లారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైసీపీ నాయకుల పై తప్పుడు కేసులు నమోదు చేస్తుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కొడికి గోవిందు, చాబాల సర్పంచ్ మల్లెల జగదీష్, పాతపేట భీమన్న, ప్యాపిలి కృష్ణ, రమేష్, ములగిరిపల్లి రామాంజనేయులు, చే జాల మహానంది, జై రాములు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వీసీ చిత్రాన్ని గీసిన విద్యార్థి

విశాలాంధ్ర - జెఎన్టియు ఏ:జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం పరిపాలన భవనంలో గురువారం ఉపకులపతి చాంబర్లో వీసీ ఆచార్య హెచ్ సుదర్శన్ రావు చిత్రాన్ని ఈ. సి. ఈ. విభాగంలో 3 వ సంవత్సరం చదువుతున్నటువంటి విద్యార్థి డి. శివాజీ ఫేస్ ఆర్ట్ డ్రాయింగ్ తో గీసిన చిత్రాన్ని అందజేశారు. అనంతరం వీసీ విద్యార్థినిని అభినందించారు. వీసీ మాట్లాడుతూ విజ్ఞానంతో పాటు విభిన్న కలలు, సృజనాత్మత స్వప్నాలను మెరుగుపరుచుకుంటూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

జనసేన ఆవిర్భావ పోస్టర్‌లు ఆవిష్కరణ

విశాలాంధ్ర - శింగనమల : మార్చి 14వ తేదీన పిఠాపురం వేదికగా నిర్వహించనున్న జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయాలని శింగనమల మండల అధ్యక్షులు జనసేన తోట ఓబులేసు పిలుపునిచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహిస్తున్నారని, హాజరు కావాలనుకున్న ప్రతి ఒక్కరికి జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు, ఆహుడా చైర్మన్ టి వరుణ్ వాహన సదుపాయం కల్పిస్తామన్నారు. అందరినీ సమన్వయం చేసుకొని కార్యక్రమాన్ని జయప్రదం చేస్తామని తెలిపారు. జనసేన పార్టీ 12 ఆవిర్భావ దినోత్సవ సభ చరిత్రలో నిలిచిపోయే ఈ విధంగా మారుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు, యువనాయకులు రామ్మోహన్ మండల కమిటీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నాగభరణ ఉత్సవం

విశాలాంధ్ర- ఉరవకొండ : ఉరవకొండ పట్టనంలోని గవిమఠం శ్రీస్థిత చంద్రమౌళీశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి నాగాభరణ ఉత్సవం ఘనంగా జరిగింది. స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని నాగాభరణంపై ఉంచి చిన్న రథం మీద ఎదురు బసవన్న గుడివరకు ఊరేగించారు. అనంతరం తిరిగి యధా స్థానానికి చేర్చారు. అంతకుముందు చంద్రమౌళీశ్వర స్వామివారి మూల విరాట్ కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గవి మఠం పీఠాధిపతి చెన్న బసవ రాజేంద్ర స్వామి, మఠం సహాయ కమిషనర్ రాణి అర్చకులు విరుపాక్షయ్య, సిబ్బంది నారాయణస్వామి, గోపి వీరితో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

వికసిత్ భారత్ పోస్టర్‌ను ఆవిష్కరించిన వీసీ



విశాలాంధ్ర - జెఎన్టియు ఏ:జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం లో గురువారం వికసిత్ భారత్ యువ పార్లమెంట్ 2025" పోస్టర్ ను ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య, ఓ ఎస్ డి , వీసీ ఆచార్య ఎన్. దేవన్న ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్. శారద, రాఘవేంద్ర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ ప్రిన్సిపాల్ డాక్టర్ వై. పద్మనాభ రెడ్డి, ఎన్ వై కే ఎస్ ప్రోగ్రామ్ ఇన్‌ఛార్జ్ జి. శ్రీనివాస్ , ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ బి. నాగశుభ పాల్గొన్నారు. ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు మాట్లాడుతూ..అనంతపురం, సత్యసాయి జిల్లాలకు జేఎన్టీయూ ఏ నోడల్ జిల్లాగా ఎంపిక కావడం సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం వీసీ మాట్లాడుతూ..యువత దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని, తమ ఆలోచనలను పార్లమెంటు వేదికగా తెలియజేయాలని సూచించారు.ఆచార్య ఎస్. కృష్ణయ్య మాట్లాడుతూ.. సమాజంలో ఉన్న రుగ్మతులను తొలగించే విధంగా కొత్త ఆవిష్కరణలు సమాజ అభ్యున్నతకు తోడ్పాటు అందించాలన్నారు.

8న జాతీయ మెగా లోక్ అదాలత్

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ కోర్టులలో 8వ తేదీ లోక్ అదాలత్ నిర్వహించనున్నారు ఆ రోజున రాజీ కాబడిన క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, మెయింటెనెన్స్ కేసులు, ఎన్ యాక్ట్ కేసులు, ఎక్సైజ్ కేసులు, మరియు ప్రీ లిటిగేషన్ బ్యాంకు కేసులు, పై తెలిపిన అన్ని కేసులు పెనుకొండ కోర్టు ల ఆవరణలో అన్ని రాజీ చేయబడతాయని, ఈ అవకాశాన్ని కక్షుదారులు వినియోగించు కోవాలని చైర్మన్ కం సీనియర్ సివిల్ జడ్జి వాసుదేవన్ తెలిపారు.

ఘనంగా అంతర్జాతీయ మహిళా వారోత్సవాలు

విశాలాంధ్ర-గోరంట్ల: అంతర్జాతీయ మహిళా వారోత్సవాలలో భాగంగా గోరంట్ల మండలం లోని మందలపల్లి లోని హైస్కూల్ నందు ఐసీడీఎస్ సిడిపిఓ రాజేశ్వరి ఆధ్వర్యంలో బాలికలకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. ఆ రోజు మహిళలహక్కులను ,సమాజంలో వారి పాత్రను గుర్తు చేసుకొంటాము .మహిళలు సమాజ నిర్మాణంలో కీలక పాత్రపోషి స్తున్నారన్నారు. తల్లిగా, భార్యగా కూతురిగా ,సోదరిగా మాత్రమే కాకుండా అన్ని రంగాలలో నాయకత్వం వహిస్తూ సమాజ అభివృద్ధికి తమదైన ముద్ర వేస్తున్నారు,వారి సహనం ,ఓర్పు ప్రేమ పట్టుదల అందరికీ ఆదర్శం, మహిళా సాధికారత కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయన్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వం ఈ సంవత్సరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం వారమంతా పండుగలా జరపాలని ఆదేశాలు జారీ చేసిందన్నారు. కిశోర బాలి కలకు బాలికల హక్కులు, బాల్యవివాహ నిరోధక చట్టం, పోక్సో చట్టం గురించి వివరించారు. ఈ వయసులో బాలికలు ఎదుర్కొనే సమస్యలపై చర్చించారు. ఈ వయసులో అమ్మాయిలు ఒక లక్ష్యం పెట్టుకొని,ఆ లక్ష్య సాధనకు నిరంతరం బాగా చదువు కోవాలని ,వేరే విషయాల పట్ల ఆకర్షితులు కాకుండా ఉన్నత విద్య చదువుకుని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకు రావాలని సూచించారు.పౌష్టికాహారం తీసుకోవాలని ఆరోగ్యం పైన శ్రద్ధ తీసుకోవాలని, రోజూ యోగా, వ్యాయామం వంటి వాటిని దినచర్యలో భాగంగా చేసుకొని మానసికంగా, శారీరకంగా ఆరోగ్యంగా ఉండాలని తెలియజేసారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అశ్వర్థ రెడ్డి మాట్లా డుతూ పాఠశాల నందు బాలికలకు ఇలాంటి సమావేశాలు పెట్టి బాలికలకు మంచి విషయాలు తెలియజేయడం సంతోషంగా వుందని అన్నారు. ఐసీడీఎస్ సూపర్వైజర్ నాగరాణి,ఏం ఎల్ హెచ్ పి దుర్గా దేవి,బాలికలు పాల్గొన్నారు.

పీఎం సూర్య ఘర్ అమలును వేగవంతం చేయాలి

విశాలాంధ్ర అనంతపురం : జిల్లాలో పీఎం సూర్య ఘర్ అమలును వేగవంతం చేయాలని, రోజు వారిగా పురోగతి సాధించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి ఆదేశించారు. బుధవారం అనంతపురం నగరంలోని ఏపీఎస్పీడీసీఎల్ కార్యాలయంలో ఉన్న సమావేశ మందిరంలో పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం, పీఎం కుసుమ్, తదితర అంశాలపై ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ, ఈఈలు, డిఈలు, ఏఈలతో అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణతో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో పీఎం సూర్య ఘర్ పథకం కింద 46,782 దరఖాస్తులు రావడం జరగగా, అందులో 2,752 దరఖాస్తులు వెండర్స్ ను ఎంపిక చేసుకోగా, 54 దరఖాస్తుల పరిశీలన పెండింగ్ ఉందని, 308 మందికి సబ్సిడీ జమ కావడం జరిగిందన్నారు. పీఎం సూర్య ఘర్ పథకం కింద జిల్లాలో కేటాయించిన లక్ష్యాన్ని 45 రోజుల్లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. ఇందులో నిదానంగా పనిచేయడానికి వీలులేదని, కేటాయించిన లక్ష్యానికి అనుగుణంగా వేగంగా పథకం అమలు చేపట్టాలన్నారు. వెండర్స్ వారిగా రిపోర్ట్ అందించాలని, వెండర్స్ అందరూ వారికి కేటాయించిన లక్ష్యాన్ని తప్పనిసరిగా పూర్తి చేయాలన్నారు. ఈ పథకం అమలులో ప్రతిరోజు పురోగతి రావాలని, రోజువారిగా సమీక్ష నిర్వహించాలని ఆదేశించారు. ప్రతిరోజు ఒక ఏఈ ఒక దరఖాస్తును పూర్తి చేయాలని, మంజూరైన ప్రాజెక్టులు గ్రౌండ్ కావాలని, ఇళ్లపై సోలార్ ప్యానల్స్ బిగించడం చేయాలన్నారు. సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటుకు అవసరమైన పరికరాలను వెండర్స్ సిద్ధంగా పెట్టుకోవాలన్నారు. ప్రతి దరఖాస్తు ఏ స్థాయిలో ఉందో ఆన్లైన్ పోర్టల్ లో కనిపించేలా చూడాలన్నారు. పెండింగ్ దరఖాస్తుల పరిశీలన పూర్తి చేయించాలన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులు లక్ష్యం చేరుకునే విధంగా పనిచేయాలని ఆదేశించారు. ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పీఎం సూర్య ఘర్ పథకం అమలులో జిల్లాని భారతదేశంలోనే ప్రథమ స్థానంలో నిలిపేలా అధికారులు పనిచేయాలన్నారు. ఈ పథకం అమలుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, ఎస్సీ, ఎస్టీ దరఖాస్తులను ముందుగా పూర్తి చేయాలన్నారు. ఎన్డీఏ కూటమి ప్రజా ప్రతినిధులతో కలిసి అధికారులు ఈ పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వ పథకాలపై అధికారులకు కూడా పూర్తి అవగాహన ఉండాలన్నారు. ప్రత్యేక డ్రైవ్ ఏర్పాటు చేసి కేటాయించిన లక్ష్యాన్ని చేరుకునేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, ఎల్డిఎం నర్సింగరావు, ఈఈలు జెవి.రమేష్, రాజశేఖర్, డిఈలు శ్రీనివాసులు, రవిశంకర్, గురురాజు, ప్రభాకర్ రావు, శ్రీనివాసులు నాయుడు, చంద్రశేఖర్, సాయి శంకర్, వెంకటసుబ్బయ్య, ఏఈలు, తదితరులు పాల్గొన్నారు.

హామీల నెరవేర్చే దిశగా బడ్జెట్ కూర్పు

విశాలాంధ్ర-పెనుకొండ : రాష్ట్రంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని బడ్జెట్ కేటాయింపులు చేసిందని అన్నారు. బుధవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో గతంలో ఎప్పుడూ లేనంత విధంగా బడ్జెట్ కూర్పులు చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మకి, ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకం అమలకు బడ్జెట్లో రూ.9400 కోట్లు, ఈ సంవత్సరం మే నుంచి ప్రతి రైతుకు ఏడాదికి రూ.20వేల ఆర్థిక సాయం, తల్లికి వందనంకు 947 కోట్లు త్వరలో డీఎస్సీ ద్వారా 16,347 ఉద్యోగాలు భర్తీ చేయనున్నట్లు బీసీ సంక్షేమానికి 47,456 కోట్లు ఆదరణ 3 పథకానికి 1000 కోట్లు కేటాయిస్తూ 90 శాతం సబ్సిడీతో పనిముట్లు ఇవ్వనున్నారని చేనేత కార్మికుల అభివృద్ధికి 150 కోట్లు నాయి బ్రాహ్మణ అభివృద్ధికి 150 కోట్లు బీసీ యువత స్వయం ఉపాధి కోసం 897 కోట్లు బీసీ ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల స్కాలర్షిప్ల కోసం 3377 కోట్ల కేటాయించారని, ఈనెల 8వ తేదీన మహిళా దినోత్సవం సందర్భంగా 90 రోజులపాటు మహిళలకు ఉచిత శిక్షణ కుట్టు మిషన్లు ఇవ్వనున్నారని దీపం పథకానికి 261 కోట్లు పెన్షన్ పథకానికి 27,018 కోట్లు, వడ్డెర్లకు 10 శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి ప్రభుత్వం హామీ ఇచ్చిందని దేవాలయాలు అర్చకులకు ఇమాములకు మసీదులకు గౌరవ వేతనం ఇస్తారని తెలిపారు. కార్యక్రమంలో సుబ్రహ్మణ్యం, నరేంద్ర, రామాంజనేయులు, నంజుండ, జనసేన శ్రీదేవి, చెన్రాయుడు సోము,రాజేంద్ర, అద్రస్, గోపి, మంజునాథ్,సాయి రమేష్,తదితరులు పాల్గొన్నారు.

రూపా నాయక్ తండాలో..

అభివృద్ధి పనులు చేపట్టాలి

విశాలాంధ్ర - ఉరవకొండ : జన జాగృతి గ్రామీణ ఉత్కర్ష అభియాన్ పథకం కింద ఎంపిక అయిన వజ్రకరూరు మండలం రూపా నాయక్ తండా గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టాలని బంజారా సంఘం జాతీయ నేత ఎస్ కే కేశవ నాయక్ ఆ గ్రామ ప్రజలు తెలిపారు. బుధవారం గ్రామాని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి రామాంజనేయులుతో పాటు టూరిజం శాఖ అధికారులు కూడా సందర్శించారు. సందర్భంగా వారు గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేశారు. బంజారా సంఘం నాయకులు మాట్లాడుతూ బంజారాల ఆరాధ్య దైవం సద్గురు సామా సంగ్ మహారాజ్ ఆలయం సమీపంలో టూరిజం శాఖ ద్వారా పలు అభివృద్ధి పనులు చేపట్టాలని తండాలో నిరుద్యోగులకు ఉపాధి కల్పన విషయంపై దృష్టి సారించాలని అందుకు సంబంధించిన సంపూర్ణ సహాయ సహకారం అందిస్తామని పేర్కొన్నారు. టూరిజం శాఖ ద్వారా కల్యాణ మండపం గ్రామ ముఖ ద్వారం నిర్మాణాలు చేపట్టాలన్నారు. బంజారా సంస్కృతి సాంప్రదాయాలలో సంబంధించి కుట్టు పరిశ్రమ, పార్కు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బంజారా సంఘం నాయకులు సుబ్రహ్మణ్యం నాయక్ తులసీదాసు నాయక్, నంగేరివర నాయక్, పంచాయతీ కార్యదర్శులు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ సిబ్బందితో సమావేశం

విశాలాంధ్ర-రొళ్ల: స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపీడీఓ,రామారావు ఉపాధి హామీ ఏపిడి అధ్యక్షతన ఉపాధిహామీ సిబ్బందితో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో ఉపాధి కూలీలకు పనులు కల్పించుట,100 రోజులు ఎక్కువ కుటుంబాలకు పనులు కల్పించుట,పశువుల షెడ్లు పూర్తి చేయుట,సోక్ పిట్స్ పూర్తి చేయుట గురించి ఉపాధి సిబ్బందికి ఆదేశాలు జారిచేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏపీఓ ఓబుళప్ప,టెక్నికల్ అసిస్టెంట్లు,ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

కోర్టు ప్రాంగణంలో మంచినీటి సౌకర్యం

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ కోర్టు నందు బుధవారం బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వాల్మీకి శ్రీనివాసులు ఆధ్వర్యంలో కోర్టు కక్షిదారుల కోసం ఎండా కాలాన్ని దృష్టిలో ఉంచుకొని బ్లూ స్టార్ వాటర్ డిస్పెన్సెర్ తో చల్లని నీరు సదుపాయం ఏర్పాటు చేయడం జరిగింది, దీని ఖర్చులను బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో కొంతమంది న్యాయవాదులు చేయూతనిస్తూ కోర్టుకు హాజరు అగు కక్షి దారుల కోసం సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రాంగణంలో ఏర్పాటు చేశారు వాటిని సీనియర్ సివిల్ జడ్జి వాసు దేవన్, జూనియర్ సివిల్ జడ్జీలు ముజీబ్ పసఫల, బొజ్జప్ప వీరి చేతుల మీదుగా టెంకాయ కొట్టి ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో న్యాయవాదులు నారాయణ, శివశర్మ, వైఎస్ఆర్సీపీ లీగల్ సెల్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ నాగరాజు, నాగిరెడ్డి, జావేద్, గౌతమి, హరీష్,నాగేంద్ర, కిరణ్, హరికృష్ణ,న్యాయవాది సహాయకులు పవన్ కుమార్, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు

విశాలాంధ్ర-గుడిబండ: మడకశిర ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కొంకల్లు కృష్ణమూర్తి రాష్ట్ర బీసీ,జౌళి శాఖ మంత్రి సవితమ్మను మర్యాదపూర్వకంగా కలిసారు. ఇటీవల జరిగిన పట్టభద్రుల ఎన్నికల్లో విజయం సాధించిన సందర్భంగా మంగళగిరిలో నిర్వహించిన విజయోత్సవ సభలో పాల్గొని అనంతరం మంత్రి సవితమ్మతో మడకశిర ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధిపై చర్చించినట్లు ఆయన తెలిపారు.

బాల్య వివాహాల నిర్మూలనకు..

మత పెద్దలతో సమావేశం

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ సీడీపీఓ శాంతలక్ష్మి మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా వారోత్సవాల సందర్భంగా పట్టణం లోని వెలుగు ఆఫీస్ నందు మత పెద్దలకు అంటే దేవాలయ పురోహితులు, చర్చి ఫాస్టర్లు, ఇమామ్ లకు ,కళ్యాణ మంటపం యజమానులకు బాల్యవివాహల నిర్మూలన కార్యక్రమం గూర్చిఅవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సీడీపీఓ డా జి. శాంతలక్ష్మి మాట్లాడుతూ బాల్యవివాహ నిర్మూలనకు ప్రతి ఒక్కరు తమ వంతుగా కృషి చేయాలని బాల్య వివాహాల పర్యవసానాలు గురించి అవగాహన కల్పిస్తూ వివాహం జరిగే నాటికి బాలికలకు 18 సంవత్సరాలు నిండి ఉండాలని, బాలురకు 21 సంవత్సరాలు నిండి ఉండేలా చూస్కోవాలని తద్వారా ఆరోగ్యవంతమైన మానవ సమాజ నిర్మాణం కోసం పిలుపునిచ్చారు. ఈ సంవత్సరం ముఖ్యంగా మహిళలు బాలికల హక్కులు, సమానత్వం, సాధికారత అనే అంశాలపైన కార్యక్రమాలు జరుపుకుంటున్నాము. మహిళల మరియు బాలికల హక్కులు సాధికారత గూర్చి ఎంపీడీఓ ఇన్చార్జి డిలీడోం నరేష్ కృష్ణ మాట్లాడుతూ బాల్యవివాహాలు చేస్తే ఎవరెవరికి ఎలాంటి చట్టపరమైన శిక్షలు ఉంటాయో వివరించారు,కార్యక్రమం చివర్లో బాల్య వివాహ నిర్మూలనలో భాగంగా మతపెద్దలు మరియు స్టాకేహోల్డర్స్ అందరితో ప్రతిజ్ఞ చేయించడం,అలాగే సంతకాలసేకరణ చేశారు.

బజరంగ్ దళ్ కన్వీనర్‌కి ఘన సన్మానం

విశాలాంధ్ర-లేపాక్షి: బజరంగ్దళ్ నూతన కమిటీ ఉమ్మడి జిల్లా కన్వీనర్‌గా ఎన్నికైన నవీన్ కు లేపాక్షి బీజేపీ నాయకులు ఘనంగా స్వాగతించి సన్మానించారు. కన్వీనర్‌గా ఎన్నికైనందుకు ఆయన లేపాక్షి దుర్గా వీరభద్ర పాపనేశ్వర స్వాముల ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయనకు ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వాదనం చేశారు. ఆశీర్వాద మండపంలో మండల నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కెవి. చలపతి మాజీ మండల అధ్యక్షుడు బద్రి, నిరుగంటీ ఆంజనేయులు దత్తు రెడ్డి రాజు సాయి ఈశ్వర్ ఏమి పట్టుకున్న నాయకులు కార్యకర్తలు భజరంగ్ దళ్ కార్యకర్త లు పాల్గొన్నారు.